17వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
శనివారం 13 ఏప్రిల్ 2024 పేజీలు 11

## బిఎన్ రెడ్డి నగర్‌లో
# ఈటల పర్యటన

- కాలనీల వాసులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులతో భేటీ
- దేశం కోసం, ధర్మం కోసం బిజెపికి ఓటు వేద్దాం
- నరేంద్ర మోడీని మరోసారి ప్రధానిని చేద్దాం
- మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃదేశం కోసం, ధర్మం కోసం, ప్రపంచ దేశాలతో పాటు భారత్‌ను అగ్రగామి దేశంగా తీర్చి దిద్దాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని మరోసారి ప్రధానిని చేయడం కోసం రాబోయే పార్లమెంట ఎన్నికల్లో బిజెపికి ఓటు వేయాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ సూచించారు. గురువారం ఎల్బీనగర్ నియోజకవర్గం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ లో పర్యటించిన ఈటెల రాజేందర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్జీఓస్‌కాలనీ రాజీవ్ గాంధీ వాకర్స్ అసోసియేషన్, హరిహరపురం కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిదులు, సాగర్ కాంప్లెక్స్, శ్రీ పురం కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులను కలిసి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో పాల్గొన్నారు. మిగతా 2లో

## కాంగ్రెస్ పార్టీకి పవర్ ఇస్తే
# ఉన్న పవర్ కట్

- రాష్ట్రంలో బలమైన ప్రతిపక్షం టీఆర్ఎస్
- మల్కాజిగిరి సెగ్మెంట్ రాజకీయ పునరావాసం కాకుండా కాపాడుకోవాలి
- సెప్టెంబర్ తర్వాత ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు తప్పదు
- పూర్వికుల సమాధులు చూపి ఓట్లు అడిగితే రాలుతాయా?
- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :మల్కా జిగిరి పార్లమెంటు ఎన్నికల నేపథ్యం లో భారాస పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఎల్.బి.నగర్ నియోజ కవర్గ డివిజన్ల వారిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో లింగోజిగూడా డివిజన్ పరిధిలోని కొత్తకాపు యాదవరెడ్డి గార్డెన్స్ నందు నిర్వహించారు. లింగోజిగూడా,చంపాపేట,హస్తినవురం డివిజన్ల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ బొగ్గరవు దాయ నంద్ , మిగతా 2లో

## కాంగ్రెస్ ప్రచార రథాలను
# ప్రారంభించిన బండి రమేష్

- కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల్లోకి వెళ్లాలి
- మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గంలోనే కూకట్‌పల్లిలో మెజారిటీ దిశగా ముందుకెళ్లాలి : శేరి సతీష్ రెడ్డి

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. శుక్రవారం కూకట్ పల్లి నియోజక వర్గంలో ప్రచారానికి నిర్వహించే ప్రచార రథాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి రాష్ట్రానికి ఎనలేని సేవలందించింది అన్నారు. తెలంగాణ ప్రజలు కోరుకుంటున్న చిరకాల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఆరు పథకాల మిగతా 2లో



## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా
# ప్రతి కార్యకర్త పనిచేయాలి

### టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్యోత్స్నా శివ రెడ్డి



కొంపల్లి మేజర్ న్యూస్ : పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్యోత్స్నా శివ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మల్కాజ్గిరి పార్లమెంట్, కుత్బుల్లాపూర్ నియోజ కవర్గం, జీడిమెట్ల, పేట్ బషీరాబాద్ లో ఎన్ఎస్యుఐ ఆధ్వర్యం లో జరిగిన ఎన్నికల సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్యోత్స్నా శివ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ఎంతో కీలకమై నవని, కొన్ని రోజులు పార్టీ కోసం కష్టపడిపని చేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్లమెంట్ స్థానాలు గెలిస్తే ఢిల్లీలో సీఎం రేవంత్కు బలం పెరుగుతుందని, కేంద్రంలో అధికారంలోకి వస్తే రాహుల్గాంధీ ప్రధానమంత్రి అవుతారని, తద్వారా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృాఎద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మిగతా 2లో

# 14న 'శోభాభినయం'



ప్రముఖ నృత్యగురువు పద్మశ్రీ డా. శోభానాయుడు జయంతి సందర్భంగా'శోభాభినయం 2024'–శీర్షికన 'నృత్యనివాళి' శిల్పారామం మాదాపూర్‌లో ఈనెల 14న సాయంత్రం 5గంటలకు నిర్వహిస్తున్నారు. అలేఖ్యాపుం జాలా ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు., కథక్ నృత్యగురువు అంజుబాబు, సుధీర్‌రావు, దత్తాత్రేయ,నిత్యసంతోషిని హాజరవుతున్నారు. ఈమేరకు కూచిపూడి నృత్యగురువు సుధీర్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. –ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్



కాప్రా, మేజర్ న్యూస్.. అనారోగ్యంతో బాధపడుతూ శ్రీకర హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న డివిజన్ కి చెందిన మల్లికార్జున గుప్తను శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఈసీ నగర్ మెయిన్ రోడ్ లో ఆర్కె టిఫిన్ సెంటర్ ను శుక్రవారం కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి,పభ్రు గౌడ్,శ్రీకాంత్ యాదవ్,రాజు గౌడ్, పాండుముదిరాజు ,భాను చందర్,ప్రభాకర్ రెడ్డి,మురళి గౌడ్,బాబు ముదిరాజ్,ప్రసాద్ రెడ్డి,విజయ్ ముదిరాజ్,వెంకట్ రెడ్డిసదానంద,,రామరెడ్డి,నవనీత,సంధ్య,నిర్మల,అరుణ,మున్ని,వసంత తదితరులు పాల్గొన్నారు



కాప్రా, మేజర్ న్యూస్.. మీర్పేట్ హెచ్ బీ కాలని డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ సమీపంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నుండి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు వరకు సీఆర్ఎంపీ ఏజెన్సీ చేపట్టిన స్ట్రోమ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్.పరిశీలించారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ గతంలో వేసిన పైప్ లైన్ సరిపోవట్లేదని దానివల్ల డ్రైనేజీ వాటర్ పైకి పొంగుతూ వ్యర్థాలు రోడ్లపైకి చేరి దుర్వాసన వస్తుంది అలాగే ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు చాలా ఇబ్బందిగాను, అసౌకర్యంగాను ఉంటుందని ఈ సమస్యపై త్వరితగతిన స్పందించి శాశ్వత పరిష్కారం కోసం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు పూర్తీ చేయాలని కాంట్రాక్టర్ కు ప్రభుదాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉల్లేం బాలరాజు, శేఖర్ గౌడ్, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివాంజనేయ దేవస్థానంలో మానస దేవి విగ్రహ ప్రతిష్ఠ



కాప్రా, మేజర్ న్యూస్ కుషాయిగూడ శ్రీ శివాంజనేయ దేవస్థానం స్వయంభుయోగ లింగేశ్వర స్వామి సన్నిధిలో శుక్రవారం వాసుకి, నవ నాగ మానస దేవి యంత్ర విగ్రహ ప్రతిష్టా మహోత్సవం ఆత్మానంద భారతి స్వామి పర్యవేక్షణలో బ్రహ్మశ్రీ ఆర్ శివ కార్తిక్ శాస్త్రి దేవతామూర్తులకు యంత్ర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి, కలిశ ఉద్వాసన, ఆలయ సంప్రోక్షణ, భక్తులకు మహా ఆశీర్వచనము, తీర్థప్రసాదోభయ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాంతం భక్తుల కోలాహలం తో కిటకిటలాడింది, ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ సతీమణి ఈటెల జమున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఘట్టమనేని సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చెల్లా ప్రభాకర్, ఉపాధ్యక్షులు గణేష్ ముదిరాజ్, సభ్యులు హనుమంతు, అల్లాదుర్గం సతీష్, పవన్, అమర శ్రీనివాస్, వెంకటేష్, జనార్దన్, సుధాకర్, భరత్ కుమార్, బిజెపి నాయకులు కాసుల సురేందర్ గౌడ్, సహదేవ్ గౌడ్, నాదం, లక్ష్మణ్, వెంకులు, జ్యోతి రెడ్డి, నాగమణి, చంద్రకళ, కళావతి, బ్రహ్మచారి, గణేష్ గౌడ్, రమేష్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.



రంజాన్ మాసం ముస్లింలకు పవిత్రమైనదని, ఈ నెల రోజులు కుల మతాలకతీతంగా ఏర్పాటు చేసుకునే ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్ అ న్నారు. రంజాన్ పండుగ సందర్భంగా మసీద్ దగ్గర నమాజ్ కార్యక్రమంలో పాల్గొని మిత్రుడు రియాజ్ భాయ్ కు రంజాన్ శుభాకాంక్షలు తెలియజే శారు.

**కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్**

## డబ్ల్యూపీవో గ్లోబల్ అంబాసిడర్‌గా చక్రవర్తి ఏవీపీఎస్ పునర్నియామకం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: హైదరాబాద్ కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, ప్యాకేజింగ్ ఫార్మా రంగ దిగ్గజం చక్రవర్తి ఏవీపీఎస్.. వరల్డ్ ప్యాకేజింగ్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూపీవో) గ్లోబల్ అంబాసిడర్ గా తిరిగి నియమితులయ్యారు. డబ్ల్యూపీవో తొలి మహిళా ప్రెసిడెంట్, బ్రెజిల్ కు చెందిన లూసియానా పెల్లెగ్రినో ... ఈ విషయాన్ని ప్రకటించారు. చక్రవర్తి ఎన్నో ఏళ్లుగా ప్యాకేజింగ్ ఫార్మా రంగాల్లో విశేష సేవలను అందిస్తున్నారు. ఆయన ప్రస్తుతం ఇండో డచ్ జాయింట్ వెంచర్ అయిన ఎకో బ్లిస్ ఇండియాకు మేనేజింగ్ డైరెక్టర్ గా, సీఈవోగా ఉన్నారు. ఫార్మాస్యూటికల్ మాన్యుఫాక్చరింగ్ ప్యాకేజింగ్ విభాగంలో అపార అనుభవం చక్రవర్తి ఏవీపీఎస్ సొంతం. ప్రపంచ వ్యాప్తంగా బ్రాండ్ ఇండియా ఫార్మా ప్రమోషన్ కు కృషి చేసినందుకుగానూ ప్రతిష్టాత్మక ఫార్మా రత్న అవార్డు ఆయనను వరించింది. ఫెడరేషన్ ఆఫ్ ఫార్మా ఆంట్రాప్రెన్యూర్స్ (ఎఫ్ ఓపీఈ) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (నేషనల్) ఎఫ్ ఓపీఈ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఛైర్మన్ గా ఆయన నియమితులయ్యారు.కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ తెలంగాణ ఫార్మా లైఫ్ సైన్సెస్ బోర్డు సభ్యునిగా, సలహాదారుగా కూడా చక్రవర్తి కొనసాగుతున్నారు. ఇవే కాకుండా ఇండో నెదర్లాండ్స్ బిజినెస్ అసోసియేషన్ ఫర్ తెలంగాణ ఏపీ ఛైర్మన్ సహా పలు ఇతర విధులు నిర్వర్తిస్తున్నారు. పలు అంతర్జాతీయ పోటీలు, అవార్డు కార్యక్రమాలకు జ్యూరీ/చీఫ్ జ్యూరీగా కొనసాగుతున్నారు. చక్రవర్తి ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో ప్రసంగాలిచ్చారు. 25కు పైగా దేశాల్లో అనేక కార్యక్రమాలకు మెంటార్ గా వ్యవహరించారు. ఇండియన్ ఫార్మా ఇండస్ట్రీకి అందించిన సేవలకుగానూ యూఎంబీ పురస్కారంతో పాటు హై బిజ్ టీవీ బిజినెస్ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ లో భాగంగా లెజెండరీ పురస్కారం మరియు వరల్డ్ క్వాలిటీ కాంగ్రెస్ నుంచి ప్యాకేజింగ్ లీడర్ షిప్ అవార్డ్ వంటి పలు అవార్డులను అందుకున్నారు.

# బిఎన్ రెడ్డి నగర్‌లో ఈటల పర్యటన

**మొదటి పేజి తరువాయి :** ఈ సందర్భంగా ఈటెల మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజల కోసం పని చేసే వారే నిజమైన నాయకుడు అన్నారు. చెప్పకుండా ప్రజల అవసరాలను గుర్తించి పథకాలు అందించిన నిజమైన నాయకుడు మోడీ అన్నారు. ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని, సంస్కృతిని కాపాడే విధంగా ఉండాలని, అందుకనుగుణంగా ప్రధాని మోడీ పని చేస్తున్నారని అలాంటి నాయకుడు కావాలంటు ప్రపంచ దేశాలు కీర్తిస్తున్నాయని ఈటెల పేర్కొన్నారు. కార్పోరేటర్ మొదు లచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రజలు మెచ్చిన ప్రజా నాయకుడు ఈటెల రాజేందర్ అని అలాంటి నాయకుడిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి డివిజన్ అధ్యక్షులు కొంతం నవకిషోర్‌రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ విష్ణువర్ధన్‌రావు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిదులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా
# ప్రతి కార్యకర్త పనిచేయాలి

**మొదటి పేజి తరువాయి :** కలిసికట్టుగా కాంగ్రెస్ గెలువునకు కృాషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ వెంకట్ బల్మోర్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వున్న రెడ్డి,టీపీసీసీ కార్యదర్శి మహిపాల్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కిషోర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి, ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆడమ్ స్యాఎజన్, ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్, వినయ్ పటేల్, రాష్ట్ర కార్యదర్శి పృాథ్వీరాజ్, అభినయ్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రాకేష్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు రాహుల్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రచార రథాలను ప్రారంభించిన బండి రమేష్

**మొదటి పేజి తరువాయి :** గ్యారెంటీతో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు మరింత దగ్గర అయిందన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు పథకాల అమలుతో ప్రజల రూపురేఖలు మారిపోయాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. త్వరలో జరగబోయే మల్కాజ్ గిరి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా కార్యకర్తలు చొరవ తీసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంటు అత్యధిక మెజారిటీ కూకట్ పల్లి నియోజకవర్గం నుండి సాధించే దిశగా కార్యకర్తలు నాయకులు పనిచేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, గాలి బాలాజీ, సంజీవరావు, ప్రతాప్ రెడ్డి, కోప్పి శెట్టి దినేష్, మేకల మైఖేల్ ,అరవింద్ రెడ్డి, చున్ను పాష, తోచర్ ,గంధం రాజు, అనిల్ రెడ్డి ,ప్రసన్న కుమార్ ,నరసింహ, లక్ష్మణ్, రజిత ,జోజమ్మ ,తదితరులు పాల్గొన్నారు .

## కాంగ్రెస్ పార్టీకి పవర్ ఇస్తే ఉన్న పవర్ కట్

**మొదటి పేజి తరువాయి :** మల్కాజిగిరి భారస పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వచ్చింది నీటి మరియు కరెంటు కష్టాలు మొదలయ్యాయి అని తెలిపారు.ప్రస్తుతం జలాశయాలు ఎండిపోవడం జరిగింది.రాబోయే రోజుల్లో నీటి సమస్యలు తలెత్తుతాయి అని ప్రజలు ఆందోళన చెందడం జరుగుతుంది అని తెలిపారు.ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాల యాపన చేయడం జరుగుతుం దని అన్నారు.రాబోయే రోజుల్లో ఇట్టి ప్రభుత్వం మీద ప్రజలు తిరుగుబాటు చేస్తారని తెలిపారు.ప్రస్తుతం మల్కాజిగిరి పార్లమెంటు బరిలో ఉన్న ఇతర పార్టీల నాయకులు బయటివారని తెలిపారు.కావున లోకల్ వ్యక్తి అయిన అందుబాటులో ఉండే వ్యక్తి అయిన రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించాలని కోరారు.రాబోయే రోజుల్లో భారస పార్టీ బలమైన పార్టీగా ఎదుగుతుంది అని అన్నారు.పార్టీ మారే వారి గురించి మనం పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు.అధికారం ఉన్న,లేకున్నా పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో భారస జెండా ఎగరడం ఖాయమని తెలిపారు.ప్రతి ఒక్క కార్యకర్త తామే అభ్యర్థి అని అనుకోని ఇంటి,ఇంటికి ప్రచారం చేయాలని కోరారు.రాబోయే రోజుల్లో ఇట్టి నియోజకవర్గన్నీ ఇంకా అభివృాఎద్ధి చేద్దాం అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజ్జెల మధుసూదన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ముద్రబోయిన శ్రీనివాసరావు,పద్మ శ్రీనివాస్ నాయక్,డివిజన్ల అధ్యక్షులు అందోజు సత్యం చారి,వర్రపసాద్ రెడ్డి,రాజిరెడ్డి, సయ్యద్ పాషా,సుంకోజు కృాఎష్ణమాచారి, పల్లం శ్రీనివాస్ , బిక్షపతి ముదిరాజ్ ,సెల్వా చారి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో వృద్ధిని సాధించిన ఏకైక ట్రాక్టర్ సోనాలికా



హైదరాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశవు నెం.1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ సోనాలికా ట్రాక్టర్స్ నూతన ఆవిష్కరణల నిబద్ధతను ప్రోత్సహిస్తూ, రైతు కేంద్రీకృఎత విధానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా తన సమగ్ర ఆర్థిక సంవత్సరం 24 ప్రయాణాన్ని ముగించింది 2024 ఆర్థిక సంవత్సరంలో దేశీయ మార్కెట్లో వృఎద్ధి చెందిన ఏకైక ట్రాక్టర్ బ్రాండ్గా అవతరించడంతో పాటు మొత్తం వార్షిక మార్కెట్ వాటా 15.3 శాతం (ఎస్.టి.) సాధించడం పట్ల కంపెనీ ఉత్సాహంగా ఉంది. సెన్సేషనల్ పెర్ఫామెన్స్ సోనాలికా ఇండస్ట్రీ పర్ఫామెన్స్ కంటే మెరుగ్గా పెర్ఫార్మన్స్ చేసింది. సోనాలికా వద్ద తాజా గరిష్ట స్థాయిలో భారతదేశం నుండి ట్రాక్టర్ ఎగుమతి చేసే కంపెనీలలో 2024 ఆర్థిక సంవత్సరంలో 34.4 శాతం ఎగుమతుల మార్కెట్ వాటా (ఎస్.టి.) ఉంది. ఇది మార్కెట్ వాటాలో 6.2శాతం పర్సంటైల్ పాయింట్ (ఎస్.టి.) మార్పును కలిగి ఉంది మరియు తదుపరి బ్రాండ్తో గణనీయమైన అంతరంతో భారతదేశం యొక్క నంబర్ 1 ట్రాక్టర్ ఎగుమతిదారుగా కంపెనీ స్థానాన్ని పెంచుతుంది. సంవత్సరం పొడవునా, సోనాలికా యొక్క డిమాండ్ పరిస్థితులను నావిగేట్ చేస్తూనే ఉంది మరియు దాని అవుట్ ఆఫ్ ది బాక్స్ విధానాన్ని ఉపయోగించు కుంటూనే ఉంది హోషియార్ పూర్ లో రెండు కొత్త ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి రూ. 1300 కోట్ల పెట్టుబడి ప్రణాళికను ఆవిష్కరించడం ద్వారా, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాక్టర్ ప్లాంట్ ను కలిగి ఉన్న సోనాలికా స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఐటీఎల్ గ్లోబల్ పార్ట్నర్స్ సమ్మిట్ (జీపీఎస్ 200)'లో అంతర్జాతీయ మార్కెట్ల కోసం రూపొందించిన ఎస్వీ సిరీస్ ఎలక్ట్రిక్ ట్రాక్టర్లతో సహా 5 కొత్త ట్రాక్టర్లను విడుదల చేయడం ప్రీమియం టైగర్ సిరీస్ కింద 10 కొత్త మోడళ్ల అతిపెద్ద ట్రాక్టర్ శ్రేణిని 40-75 హెచ్పిలో విడుదల చేయడం సికిందర్ డీఎల్ఎక్స్ డిఐ 60 టార్క్ ప్లస్ ను దాని కేటగిరీలో అతిపెద్ద ఇంజన్ మరియు దేశవ్యాప్తంగా పరిశ్రమ యొక్క మొదటి ధరతో లాంచ్ చేయడం దాని ట్రాక్టర్ రేంజ్ అంతటా 5 సంవత్సరాల ట్రాక్టర్ వారంటీని ప్రవేశపెట్టడం అన్ని రకాల వ్యవసాయ పరిష్కారాలను అందించడం ద్వారా పూర్తిగా యాంత్రిక వ్యవసాయ పర్యావరణ వ్యవస్థను స్థాపించే దిశగా సాగుతున్న సోనాలికా 2024 ఆర్థిక సంవత్సరం అంతటా తన హెవీ-డ్యూటీ ట్రాక్టర్లు మరియు అధునాతన పనిముట్లతో అట్టడుగు స్థాయిలో రైతులతో కంపెనీ యొక్క సమన్వయాన్ని ప్రదర్శిస్తుంది. ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రామన్ మిట్టల్ మాట్లాడుతూ, 2024 ఆర్థిక సంవత్సరం 15.3శాతం వార్షిక మార్కెట్ వాటాతో మా ప్రయాణాన్ని ముగించినందుకు మేము సంతోషిస్తున్నాము. ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాక్టర్ మార్కెట్ అయిన భారతదేశంలో వృఎద్ధి చెందుతున్న ఏకైక ట్రాక్టర్ బ్రాండ్ గా అవతరించినందుకు మరియు పరిశ్రమ పనితీరును కూడా అధిగమించినందుకు మేము సంతోషిస్తున్నాము. ఈ సాంకేతిక ఆవిష్కరణలు చాలావరకు 'మేడ్ ఇన్ ఇండియా' కాబట్టి, అవి మంచి భవిష్యత్తు కోసం సిద్ధం కావడానికి కూడా మాకు సహాయపడుతున్నాయి.

# గన్ ఫౌండ్రిలో నిర్మిస్తున్న 42 అంతస్తుల భవనంపై చర్యలు తీసుకోవాలి

## అవినీతి నిర్మూలన ధర్మ యుద్ధ సంఘం నేతల డిమాండ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గన్ ఫౌండ్రీ లో నిర్మిస్తున్న 42 అంతస్తుల హై రేంజ్ బిల్డింగ్ నిర్మాణాన్ని జిహెచ్ఎంసి అధికారులు నిలువుదల చేయాలని అవినీతి నిర్మూలన ధర్మ యుద్ధ సంఘం అధ్యక్షులు బి శివకాంత్, ప్రధాన కార్యదర్శి ఎం వురుషోత్తలు డిమాండ్ చేశారు. శుక్రవారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్ లో సంఘం ఉపాధ్యక్షులు జి విజయ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ఎం రాజేష్ ,మీడియా సెక్రెటరీ మల్లికార్జున్ రావులతో కలిసి వారు మాట్లాడారు... రెసిడెన్షియల్ జోన్ లో 42 అంతస్తుల భవనాన్ని నిర్మిస్తే భవిష్యత్తులో జరగబోయే ప్రమాదాలకు ప్రజలు బాధ్యులవుతారని అన్నారు. ఇటువంటి హై రేంజ్ బిల్డింగులను నగరానికి వెలుపల నిర్మించేందుకు జిహెచ్ఎంసి అనుమతులు ఇవ్వాలి తప్ప, నగరం నడిబొడ్డున నిర్మించేందుకు ఎలా అనుమతి లభించిందని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోని అధికారులు అవినీతి, అవకతవకలకు లోబడి ఒకటున్నర ఎకరాలలో ఈ బహులాంతస్తుల భవనానికి అనుమతులు ఇచ్చారని పేర్కొన్నారు. ఇప్పటికే నిర్మించిన ఇరవై అంతస్తులతో భవనం ఆకాశాన్ని తాకుతుంటే ,మరో 22 అంతస్తులను నిర్మిస్తే ఈ ప్రాంత పరిస్థితి ఏమిటో అధికారులు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. తాము జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంలలో ఫిర్యాదు చేసినప్పటికీ, అధికారుల నుంచి సరైన స్పందన రావటం లేదని వాపోయారు. ఈ భవన నిర్మాణం వెనక పెద్దల హస్తం ఉన్నట్లుగా అధికారులే చెప్పడం తమను విస్మయానికి గురి చేసిందని చెప్పారు. ఈ బహుళ అంతస్తుల భవంతిని నిర్మిస్తున్న మీనాక్షి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ పై తాము కోర్టుకు వెళతామని వెల్లడించారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు ఈ భవన నిర్మాణ పనులను ఆపాలని ,లేకుంటే ఈ ప్రాంత ప్రజలు ప్రమాదంలో చిక్కుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు. నగరంలో నీ ఏఎస్ రావు నగర్ ఎల్బీనగర్, అబిడ్స్ వంటి ప్రాంతాలలో జిహెచ్ఎంసి ,టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంతో అనుమతులు లేని అనేక భవనాలు నిర్మిస్తున్నారని చెప్పారు. వీటిపై జిహెచ్ఎంసి కమిషనర్ చర్యలు తీసుకోవాలని లేకుంటే తమ సంఘం ఆధ్వర్యంలో కోర్టుకు వెళ్తామని హెచ్చరికలు జారీ చేశారు.

# వంశ పారంపర్య కంటి వ్యాధులపై కేంద్రీకరణ

## ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ అవగాహనా ప్రచారం

**వంశపారంపర్య కంటి వ్యాధులు (హెరిడిటరీ ఐ డీజీసెస్ – హెచ్ఈడి) రక్తసంబంధీకులలో వివాహాలు, అంటే దగ్గరి బంధువుల మధ్య, దగ్గరి సంబంధాలున్న సమాజంలో వివాహాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో ఒక గణనీయమైన ఆరోగ్య సమస్యగా ఉన్నది. అటువంటి కేసులలో హెచ్ఈడి సంబంధిత జన్యు మార్పులను సంక్రమింపజేసే ప్రమాదం ఎక్కువగా ఉండవచ్చు.**

హైదరాబాద్, ఏప్రిల్ 2024: వంశపారంపర్య కంటి వ్యాధులు (హెరిడిటరీ ఐ డీజీసెస్ – హెచ్ఈడి) పేరు సూచిస్తున్నట్లుగా తల్లితండ్రులనుంచి వారి పిల్లలకు సంక్రమించే జన్యుపర సమస్యలు. ఈ వ్యాధులు రెటీనా, కార్నియా, లెన్స్, మరియు కంటి నరంతో సహా వివిధ కంటి భాగాలను ప్రభావితం చేస్తాయి. హెచ్ఈడి బలహీనమైన దృఎష్టి, కంటిలో పెరిగిన ఒత్తిడి, లేదా పగలు లేదా రాత్రి సమయాలలో చూడటంలో ఇబ్బందికి దారితీయగల కంటి సమస్యలను ఆవరిస్తుంది. హెచ్ఐడి ఉదాహరణలలో వుట్టుకతో వచ్చే కార్నియా సంబంధిత పారదర్శకతలు కూడా ఉంటాయి. ఇందులో పిల్లలు కార్నియల్ మచ్చలు, జన్మసిద్ధ శుక్లాలు, జన్మసిద్ధ గ్లకోమా, మరియు రెటినిటిస్ పిగ్మెంటోసాతో వుడతారు. చికిత్స చేయకుండా వదిలేస్తే, ఈ సమస్యలు వ్యక్తి జీవన నాణ్యతను ప్రభావితం చేయగలవు, అంధత్వానికి కూడా దారితీయగలవు. తీవ్రతలో మరియు వురోగతిలో వంశపారంపర్య కంటి వ్యాధులు (హెచ్ఈడి) మారుతూ ఉండవచ్చు. ఈ సమస్యలను నిర్వహించడంలో మరియు దృఎష్టిని పరిరక్షించడంలో త్వరిత గుర్తింపు, చికిత్స, మరియు మార్గనిర్దేశం చాలా కీలకం.



వారికి రాగల ప్రమాదాన్ని అంచనా వేయడానికి మరియు వారి కంటి ఆరోగ్యంగురించి సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి కుటుంబ చరిత్రలో హెచ్ఈడి ఉన్న వ్యక్తులకు జన్యుపర సలహా సంప్రదింవులు సూచిం చబడవచ్చు. అదనంగా, భవిష్యత్తులో గర్భ ,దారణలద్వారా వ్యాధి వచ్చే ప్రమా దాన్నిగు రించి తల్లితండ్రులకు ఉండే ఆందోళనలను పరిష్కరించడంలో జన్యుపర సలహా సంప్రదింవులు సహాయపడతాయి. రక్తసంబంధీకులలో వివాహాలు సాధారణంగా జరిగే ప్రాంతాలలో, హెచ్ఈడి సంబంధిత జన్యుపర లోపాలు సంక్రమించే ప్రమాదం ఎక్కువగా ఉండవచ్చు. ఇది హెచ్ఈడిగురించి అవగాహన పెంచడం మరియు జీవితకాల పరిణామాలను తగ్గించడానికి త్వరితంగా గుర్తించే పద్ధతులను పాటించడం ప్రాధాన్యతను నొక్కిచెవ్తున్నది.

# పట్నం సునీతమహేందర్రెడ్డికి ఓటు వేద్దాం

## మాల్కాజ్గిరిలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందాం

## ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐనాల వినయ్ పటేల్



వనస్థలిపురం,మేజర్న్యూస్ః ప్రజా సంక్షేమం కోసం, దేశ అభ్యున్నతి కోసం రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎన్ఎస్యుఐ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఐనాల వినయ్ పటేల్ సూచించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్ – మాల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్ఎస్యుఐ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్రెడ్డి, ఎన్ఎస్యుఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్లతో కలిసి ఐనాల వినయ్ పటేల్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వినయ్ పటేల్ మాట్లాడుతూ మాల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో గతంలో ఏవిధంగా రేవంత్రెడ్డిని గెలిపించుకున్నామో అంతకు పైగా మెజారిటీతో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బూత్ లెవల్ స్థాయిలో ప్రతి ఇంటికి వెల్లి కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అందించే అభివృద్ధి పథకాలను వివరిస్తు పార్టీ అభ్యర్ది గెలుపుకు కృషి చేయాలని సూచించారు.

## బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షుడిని సత్కరించిన కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా ప్రసిడెంట్గా నియమితులైన ఆనంద్గౌడ్ను అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం సత్కరించారు. శుక్రవారం నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆనంద్గౌడ్ను జగన్నాదం నాయకత్వంలో కలిసిన విశ్వకర్మ నాయకులు ఆనంద్గౌడ్కు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి పార్టీ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిసిలకు పెద్ద పీట వేసిందని, 5 సీట్లు కెటాయించి బిజెపి బిసి పక్ష పాతిగా నిరూపించుకుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డినాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ కేవలం అగ్రవర్ణ నాయకులకే పట్టం గడుతు బిసిల పట్ల చిన్న చూపు చూస్తుందని ఈ సందర్భంగా జగన్నాదం అభిప్రాయం వ్యక్తం చేశారు.

## బిఆర్ఎస్ను వీడనున్న ఉద్యమ నాయకుడు కుంట్లూర్

### ఉద్యమ కాలం నుంచి పార్టీ కోసం పని చేసిన వెంకటేష్గౌడ్

### కుంట్లూర్ సేవలను గుర్తించని బిఆర్ఎస్ అధిష్టానం

### పార్టీ మారే యోచనలో కుంట్లూర్ వెంకటేష్గౌడ్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన మలి దశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడంతో పాటు ఉద్యమ కాలం నుంచి టీఆర్ఎస్ పార్టీలో పనిచేసి ఉద్యమ నాయకుడిగా హైదరాబాద్ నగరంలో పేరొందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కుంట్లూర్ వెంకటేష్గౌడ్ పార్టీని వీడనున్నట్లు తెలిసింది. ఉద్యమ నాయకుడుగా గత 15 సంవత్సరాల క్రితమే తెలంగాణ రాష్ట్ర ఆటో కార్మికుల అసోసియేషన్ అధ్యక్షులుగా పని చేసిన కుంట్లూర్ వెంకటేష్గౌడ్ ఉద్యమ పార్టీ ఏ కార్యక్రమం కు పిలుపునిచ్చినా అభిమానులు, కార్యకర్తలు, కాలనీల వాసులతో కలిసి ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించే కుంట్లూర్ వెంకటేష్గౌడ్ అంటే కాలనీల వాసులు, ఉద్యమ నాయకులకు ఎంతో అభిమానం. అలాంటి ఉద్యమనాయకుల అభిమాన నాయకుడు పదవి లేక పోయినా టీఆర్ఎస్ పార్టీ కోసం నిరంతరం శ్రమించారు. అలాంటి నాయకుడికి పార్టీ అధికారంలోకి వచ్చినా కూడా తగిన గుర్తింపు లేక పోవడం మూలంగా అసహనానికి గురైనట్లు తెలుస్తుంది. అందులో బాగంగానే రాబోయే రోజుల్లో ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ను కుంట్లూర్ వెంకటేష్గౌడ్ వీడే అవకాశాలు ఉన్నాయని కుంట్లూర్ వెంకటేష్గౌడ్ అభిమానులు, పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఆందోళనలో జర్నలిస్టుల జీవితాలు

● యువ ఫోటో జర్నలిస్టు నర్రె రాజేష్ సంస్మరణ సభలో వక్తల అభిప్రాయం

●- తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :వృూఎత్తిలో సవాళ్లు, విపరీతమైన పని ఒత్తిడి, సమయ పరిమితులు, తక్కువ వేతనాలతో జర్నలిస్టుల జీవితాలు ఆందోళన కరంగా మారాయని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. యువ ఫోటోజర్నలిస్టు నర్రె రాజేష్ 41 సంవత్సరాల చిన్న వయస్సులో మన మధ్య నుండి అతని ఆకస్మిక అదృూఎశ్యం, దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఫోటోజర్నలిస్టుల సంఘం ఇటీవలే గుండెపోటుతో మరణించిన యువ ఫోటోజర్నలిస్టు నర్రె రాజేష్ సంస్మరణ సభ నిర్వహించింది. ఈ సభ కు తెలంగాణ రాష్ట్ర ఫోటోజర్నలిస్టుల సంఘం అధ్యక్షులు అనుమళ్ల గంగాధర్ అధ్యక్షత వహించగా కె. శ్రీనివాస్ రెడ్డి తోపాటు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి ఖాజా విరహత్ అలీ, హైదరాబాద్ యూనియన్ అఫ్ జర్నలిస్టు ప్రధాన కార్యదర్శి శిగా శంకర్ గౌడ్ , నర్రె రాజేష్ సతీమణి లావణ్య, కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫోటోజర్నలిస్టుల సంఘం తరవున నర్రె రాజేష్ కుటుంబానికి లక్ష రూపాయల నగదు ఆర్థిక సహాయం అందజేసిన అనంతరం కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... ఫోటోజర్నలిస్టులు మరియు వీడియో జర్నలిస్టులు ఆందోళనలు, హింసాత్మక సంఘటనలు తమ కెమెరాలలో బంధిచడానికి ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారని, వృూ ఎత్తిలో ఉండే కష్టనష్టాల గురించి పెద్దగా పట్టించుకోకుండా వారి చుట్టూ ఉన్న కఠినమైన వాస్తవాల చిత్రాలు ప్రపంచం ముందు ఉంచేందుకు ప్రయత్నిస్తారని తెలిపారు. హింసాత్మక సంఘటనలు చిత్రించే సమయంలో మరణించడం, గాయాలవడం తోపాటు వృూఎత్తి ఒత్తిడితో ఫోటోజర్నలిస్టుల ఆరోగ్యాలు క్షణిస్తున్నాయని పేర్కొన్నారు. ఆయా పత్రికల్లో ఫోటో జర్నలిస్టుగా సేవలందించిన నర్రె రాజేష్, ఎంతో బాధ్యతగా తన కర్తవ్యాన్ని నిర్వర్తించాడని ఆయన కొనియాడారు. మీడియాకు ఫోటో జర్నలిస్టులు కళ్ళు, చెవుల లాంటి వారన్నారు. పత్రికల్లో వార్తలకు సాక్ష్యంగా నిలిచేది ఫోటోలేనని, ఆ ఫోటోల కోసం ఫోటో జర్నలిస్టులు పడే తిప్పలు వర్ణనాతీతమని శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పాత్రికేయ వృూఎత్తి అభద్రతా, అత్యంత ప్రమాదకరమైనట్లు ప్రజాస్వామిక దేశాలకు ఐక్యరాజ్య సమితి ఎప్పుడో సూచించిందని ఆయన గుర్తుచేశారు. ఫోటో, వీడియో జర్నలిస్టుల ఆరోగ్య భద్రత పై మీడియా సంస్థల యాజమాన్యాలు దృూఎష్టి సారించాలని ఆయన సూచించారు. నర్రె రాజేష్ భార్యకు పెన్షన్ తోపాటు అయన పిల్లలకు విద్యనందించడానికి మీడియా అకాడమీ సహాయం అందజేస్తుందని కె. శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె విరాహత్ అలీ మాట్లాడుతూ... ప్రాణాలను ఫణంగా పెట్టి మీడియా రంగంలో వృూఎత్తి బాధ్యతలు నిర్వహిస్తున్న ఫోటో, వీడియో జర్నలిస్టుల జీవితాలు అంధకారంలో మగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో లాఠీలను, తూటాలను, కేసులను లెక్కజేయకుండా ఫోటో జర్నలిస్టులు పోషించిన సాహసవంతమైన పాత్ర అభినందనీయమన్నారు. ఫోటో, వీడియో జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం తమ సంఘం నాటి నుండి నేటివరకు అహర్నిశలు కృూఎషి చేస్తుందన్నారు. ఎప్పుడూ చిరునవ్వులతో పలకరించే రాజేష్ ఆకస్మిక మృూఎతి తమను ఎంతో కలచివేసిందని, అతని కుటుంబానికి చేయూతనిస్తామని విరాహత్ పేర్కొన్నారు. హెచ్యూజే అధ్యక్షులు శిగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ... నర్రె రాజేష్ మృూఎతితో తమ సంఘం క్రియాశీలక సభ్యుడిని కోల్పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫోటోజర్నలిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి కె.ఎన్. హరి, జేఎన్జేహెచ్ఎస్ అధ్యక్షులు బొమ్మగాని.కిరణ్ కుమార్, అధికసంఖ్యలో ఫోటో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకు చెన్నమనేని స్రవంతి ప్రచారం

హైదరాబాద్, మేజర్ న్యూస్: చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం గెలిపించాలని కోరుతూ మేడ్చల్ అర్బన్ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యురాలు చెన్నమనేని స్రవంతి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు కలిసి కరపత్రాలు అందజేసి బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా చెన్నమనేని స్రవంతి మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీగా కేసీఆర్ ను కాంగ్రెస్ ప్రశ్నించి కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేశారని విమర్శించారని కార్పొరేషన్లు పెట్టి, తప్పుడు జి ఎస్ డి బి ప్రకటించి ఎఫ్ ఆర్ బి ఎం పెంచుకున్నారని కాంగ్రెస్ నేతలు చెప్పింది నిజం కాదా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ఇచ్చే హామీలు అమలవుతాయో లేదో అన్న సోయి ఉండాలి కదా అని. సోయి ఉండి, ఎన్ని అబద్ధాలైనా చెప్పి, అవగాహన ఉండి హామీలిచ్చారన్నది కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలన్నారు. అధికారం లేని నాడు ఒకమాట, ఉన్ననాడు మరో మాట కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారున్నారు. ఐదు దశాబ్దాల పాటు



దేశాన్ని కాంగ్రెస్ పాలించిందని స్వతంత్ర్యాన్ని తెచ్చిన పార్టీగా, రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ అని ప్రచారం చేసుకొని అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు ఎన్నికల్లో గెలవడం కోసం జిల్లాల వారీగా డిక్లరేషన్లు ప్రకటించి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఇప్పుడు చేస్తుంది ఏమిటని ప్రశ్నించారు. మహిళలు సైతం భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# శివ సాయి కన్వెన్షన్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : బోయిన్ పల్లి డైరీ ఫామ్ రూట్ లో శ్రీనివాస్ రెడ్డి, మనోహరల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శివ సాయి బాంకెట్ హాల్ ను శుక్రవారం కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగరంలో శుభకార్యాలు నిర్వహించు కునేందుకు ఇలాంటి బాంకెట్ హాల్ లు ఎంతగానో ఉపయోగపడతా యన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, కిషోర్ చారి, సత్తిరెడ్డి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులకు అడ్డంగా దొరికిన పేకాటరాయుళ్లు

## మాదాపూర్‌లో పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు



మాదాపూర్,మేజర్ న్యూస్ : రహస్యంగా పేకాట స్థావరంలో పేకాట ఆడుతున్న 9మందిని పోలీసులు అరెస్టు చేశారు.వారి వద్ద నుంచి రూ. 2.71 లక్షల నగదు, 9 మొబైల్ ఫోన్ లు, 2 సెట్ల ప్లేయింగ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రనాయక్ తండాలోని ఓ అపార్ట్మెంట్లో కొందరు వ్యక్తులు రహస్యంగా పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు మాదాపూర్ ఎస్ఓటీ టీమ్, మాదాపూర్ పోలీసులు ఆ అపార్ట్మెంట్ పై గురువారం రాత్రి దాడులు నిర్వహించారు. నిర్వాహకుడు ముద్దాల వెంకట కృూఎష్ణారావు తో పాటు మొత్తం 9 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నగదు, సెల్ఫోన్లు, పేకాట ముక్కలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితులను రిమాండ్కు తరలించారు.

# సైన్స్ యూనివర్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ ; చైతన్యపురి: సైన్స్ యూనివర్స్ ( స్పిరిచ్చువల్ ) ఆధ్యాత్మిక విభాగం ధ్యానమనోప్రస్థానమ్, ఆధ్యాతిక విశ్వగురువు, వైజ్ఞానిక ఋషి శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి దివ్య ఆశీస్సులతో ఈ రోజు చైతన్యపురిలో ఎల్.బి. నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ , చైతన్యపురి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గురుస్వామి చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలవేంద్రం ఏర్పాటుచేయటం జరిగిందని,తాము ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో చలివేంద్రం నిర్వాహకులు వెంకటస్వామి, నర్సింహరెడ్డి, శ్రీకృూఎష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతో భారీ మెజార్టీతో విజయం సాధిస్తాం

## నర్సారెడ్డి భూపతి రెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : మల్కాజగిరి గడ్డపై ప్రజల సహకారంతో భారీ మెజార్టీతో విజయం సాధిస్తామని టీపీసిసి ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భూపతి రెడ్డి వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పార్టీలో చేరిన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహీధర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పాత కొత్త నాయకులందరూ సమన్వయంతో పనిచేసి మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి కృూఎషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ, ఆవుల జగదీష్ యాదవ్, నాగరాజ్ యాదవ్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఇందిరా, శ్రీనివాస్ గుప్తా, తలారి సాయి ముదిరాజ్, మధుసూదన్ రెడ్డి, శ్రీ హర్ష ఆమంచి, మురిగేశ్, ఉదయ్, సురేంద్ర కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసం పనిచేసే నాయకుడినే గెలిపించాలి

- ఉమెన్ ఎంపవర్‌మెంట్‌తోనే దేశం అభివృద్ధి చెందుతుంది
- బిజెపి ఎంపీ అభ్యర్థి కొండవిశ్వేశ్వర్ రెడ్డి మద్దతుగా ప్రచారం చేసిన బిజెపి శ్రేణులు




గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టెలికాంనగర్ లో నిర్వహించిన రోడ్ షో మరియు గడప గడపకు వెళ్ళి చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి సతీమణి సంగీత రెడ్డి , కొండా విశ్వేశ్వర్ రెడ్డి సోదరీ అనితారెడ్డి , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎం.రవికుమార్ యాదవ్ ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి లు కోరారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతూ మంచి పేరు గడించిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని ఎంపీగా గెలిపించుకుంటే అభివృాఎద్ధి రెట్టింపు అవుతుందన్నారు. మన జీవితాల్లో మార్పు రావాల ంటే బిజెపి గెలవాలని,దేశం గర్వించదగ్గ మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం లో ప్రపంచం లోనే భారత దేశం విశేష ఖ్యాతి



పొందిందన్నారు. ప్రపంచంలో నే విసిష్టమైన వురోగతి సాధిస్తుందాన్నారు.కేంద్రంలోని బీజేపీ సర్కారు మహిళల అభివృాఎద్ధి కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ముద్రా, పీఎం విశ్వకర్మ పథకాల ద్వారా చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునే మహిళలకు నరేంద్రమోదీ ఆర్థిక చేయూత అందించారన్నారు. ఇక స్టార్టప్ ఇండియా ద్వారా మహిళా పారిశ్రామిక వేత్తలకు భరోసా కల్పించార్నారు. మోదీ విధానాలతో స్మాల్, మైక్రో ఇండస్ట్రీల ఏర్పాటులో మహిళలకు భాగస్వామ్యం దక్కిందని రవి కుమార్ యాదవ్ తెలిపారు. నరేంద్రమోదీ చతురత, సాహసోపేత నిర్ణయాలతో ఇవాళ భారతదేశంలో ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారిందన్నారు. మరో సారి ప్రజలంతా మోదీ సర్కారు ఏర్పాటుకు కృాఎషి చేసి దేశాభివృాఎద్ధిని కొనసాగించడంలో భాగం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర,జిల్లా,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,మహిళా నాయకురాలు,కార్యకర్తలు, అభిమానులు,కాలనీ వాసులకు,బస్తి వాసులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రజల మధ్య ఏకత్వాన్ని పెంచేందుకు పండుగ వేడుకలు దోహదం చేస్తాయి : కె యం.ప్రతాప్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : భిన్నత్వ సమాహారంలో ప్రజల మధ్య ఏకత్వాన్ని పెంచేందుకు పండుగ వేడుకలు దోహదం చేస్తాయని, పవిత్ర రంజాన్ మాసం అంత ఆరాధనలకు ధార్మిక చింతనలకు దైవభక్తికి క్రమశిక్షణకు మనిషి సత్ప్రవర్తన దిశలో సాగడానికి దోహద పడుతుందని కె.యం.ప్రతాప్ అభిప్రాయపడ్డారు. రంజాన్ పండుగ సందర్భంగా శుక్రవారం రోడా మేస్త్రి నగర్ -ఏ, ముస్లిం సోదరులు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ని కలిసి, శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ రంజాన్ పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ సలీం, అంజాద్ ఖాన్, మొహమ్మద్ వహీద్, అబ్దుల్ రిహాన్, సయ్యద్ ముస్తఫా, మమద్ ఫాజిల్, మమత సమీర్ తదితరులు పాల్గొన్నారు.



# అలనాటి సినీ రంగస్థల ప్రముఖులు గ్రంథం ఆవిష్కరణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసోషల్ మీడియా, టెక్నాలజీ పెరుగుతున్న దశలో రంగస్థల, సినీ మాధ్యమాల క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నాయని ఉమ్మడి హై కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ అన్నారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో కె. సూరిబాబు రచించిన అలనాటి సినీ, రంగ స్థల నటులు గ్రంథాన్ని జస్టిస్ చంద్రకుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో వ్యయ ప్రయాసాలతో రచయిత సూరిబాబు దాదాపు రెండు వందల మంది ప్రముఖుల సంగ్రహ చరిత్రను పుస్తక రూపంలో తేవడం అభినందనీయమన్నారు. ఎంతో పరిశోధన, అంకిత భావం, గత కొని సంవత్సరాలుగా ఆయన కృషి ఫలితమే ఈ పుస్తక రూపం అన్నారు. ఆయా నటుల జీవిత విశేషాలే కాకుండా వారి పట్టుదల నిరంతర కృషి మానవతా విలువలు కూడా ఆయన రచనలలో ప్రస్ఫుటంగా కనిపిస్తాయి అన్నారు. వారి పట్ల ఆయనకు ఉన్న అభిమానం కూడాగోచరిస్తుం దన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ప్రముఖ సినీ రంగస్థల నటుడు మల్లాది రాఘవ మాట్లాడుతూ ఎలాగైతే నాటకాన్ని సినిమా ప్రభావితం చేసిందో ఇపుడు సినీ రంగం ఓటీటీలు సోషల్ మీడియా ప్రభావంతో కుదేలవుంతుదన్నారు. ఇలాంటి రచనల వల్ల నాటకాలకు, సినిమాలకు పునర్జీవనం కలుగుతుందన్నారు. ప్రముఖ సినీ కవి, దర్శకుడు డా. వడ్డేపల్లి కృష్ణ పుస్తక సమీక్ష నిర్వహించారు. ఆకృతి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో పలువురు పుస్తకాభిమానులు పాల్గొన్నారు.

## ఎన్జీఓస్ కాలనీలో వివిడ్ రే ప్రి స్కూల్ ప్రారంభం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం ఎన్జీఓస్‌కాలనీలో చిన్నారుల కోసం వివిడ్ రే ప్రి స్కూల్ ప్రారంభమయింది. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నరామ్మోహన్‌గౌడ్‌లు ముఖ్య అతిధులుగా హాజరై పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం ప్రభుత్వంపై ఆదారపడకుండా తమకున్న పరిజ్ఞానాన్ని నలుగురికి పంచాలనే ఆశయంతో పాఠశాలను ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. ఉన్నత విద్యా వంతులైన బొడ్డు సాహితి, బొడ్డు దేవి శ్రీలు ఈ ప్రాంతంలోని చిన్నారుల కోసం వివిడ్ రే ప్రి స్కూల్‌ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. పాఠశాల నిర్వాహకులు బొడ్డు సాహితి, బొడ్డు శ్రీ దేవిలు మాట్లాడుతూ ఎన్జీఓస్‌కాలనీ, బిఎన్‌రెడ్డినగర్ ప్రాంతాల వాసుల పిల్లలకు చిన్నతనం నుంచే విద్య పట్ల ఆసక్తి కలిగే విధంగా వారిని తీర్చి దిద్దాలన్న లక్ష్యంతో పాఠశాలను ప్రారంభించినట్లు తెలిపారు. సామాన్య, మధ్య తరగతి తల్లిదండ్రులను దృష్టిలో పెట్టుకొని తక్కువ ఫీజులతో పిల్లలకు మంచి పరిజ్ఞానాన్ని అందించడమే లక్ష్యంగా తమ వివిడ్ రే ప్రి స్కూల్ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం బొడ్డు సుధీర్‌గౌడ్, బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శరత్, నాయకులు సుమంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దానం నాగేందర్‌కి భారీ షాక్

**బిజెపిలో చేరిన - భోజిరెడ్డి**

**భోజిరెడ్డి చేరికతో బిజెపి శ్రేణుల్లో పెరిగిన ఉత్సాహం**



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఖైరతాబాద్ ఎంఎల్ఏ దానం నాగేందర్ బాల్య మిత్రుడు, జూబ్లీహిల్స్ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, భోజిరెడ్డి వారి అనుచరులు బిజెపిలో చేరారు. ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు చింతల రామచంద్ర రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భోజి రెడ్డి బిజెపి లోకి రావడం జుబ్లీహిల్స్ డివిజన్ బీజేపీ కి తిరుగలేని శక్తి గా అవతరించనున్నామని, నిబద్ధత కలిగిన నాయకుడు భోజిరెడ్డి అని అన్నారు. బీజేపీ లో భోజిరెడ్డి చేరిక ఖైరతాబాద్, జుబ్లీహిల్స్ నియోజకవర్గాల్లో కేడర్ లో ఉత్సాహం నింపుతుంది. దేశం కోసం పోరాడే పార్టీ బీజేపీ అని, మోడీ సారథ్యం లో బీజేపీ గెలువుతో ప్రపంచదేశాల్లోని భారత్ ఖ్యాతి వర్ధగనుందని బీజేపీ లో చేరిన భోజిరెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఖైరతాబాద్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ గడ్డం వెంకటస్వామి,విస్థానిక డివిజన్ బిజెపి అధ్యక్షులు ముద్దంగుల శ్రీనివాస్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



యశోద హాస్పిటల్ లో చికిత్స పొంతున్న క్యాన్సర్ రోగికి ప్లేటిలేట్స్ దానం చేస్తున్న బీజేపీ సెంట్రల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గారపాటి అనంతలక్ష్మి.
**మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్**

## చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతు తెలిపిన ముదిరాజ్ సంఘం సభ్యులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మా పూర్తి స్థాయి మద్దతు చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ తెలంగాణ ముదిరాజ్ సంఘం ఎల్లమ్మబండ సభ్యులు మద్దతు తెలిపారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ముదిరాజ్ సంఘం కార్యవర్గ సభ్యులు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు సంపూర్ణ మద్దతు తెలియచేస్తూ ఏకగ్రీవ తీర్మానం పత్రం ను గౌరవ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గారికి వివేకానంద నగర్ లోని వారి నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం సభ్యులు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మా పూర్తి స్థాయి మద్దతు కాసాని జ్ఞానేశ్వర్ గారికే ఉంటుంది అని అన్నారు. మా ముదిరాజ్ ల ముద్దు బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ కు అన్ని విధాలుగా అండగా ఉండి అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం అని అన్నారు. బీసీల ఐక్యత ను చాటుదాం అని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి కానుకగా ఇస్తాం అని ముక్తకంఠంతో పిలువునిచ్చారు. మేము అంతా ఐక్యం గా ఉండి బీఆర్ఎస్ పార్టీ విధివిధానాలకు కట్టుబడి ఉంటాం అని, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలువు కోసం కృాఎషి చేస్తాం అని అన్నారు. నిత్యం అందుబాటులో ఉండి ,మాకు ఎల్లవేళలో అందుబాటులో ఉండి మాకు అన్ని విధాలుగా అండగా ఉంటారు అని, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శేరిలింగంపల్లి డివిజన్ ను అన్ని రంగాలలో అభివృాఎద్ధి చేశారని చెప్పారు. అనేక అబివృాఎద్ధి కార్యక్రమాలు చేపట్టి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేవిధంగా కృాఎషి చేశారని ,మంచి మనసున్న వ్యక్తి ఆరెకపూడి గాంధీ నేతృాఎత్వంలో ఎంపీ అభ్యర్థి ని కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపించుకుంటాం అని ముదిరాజ్ సంఘం నాయకులు ముక్తకంఠంతో తెలియచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని అన్నారు. ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇస్తామన్నారు. పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని అన్నారు. కేసీఆర్ ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఏప్రిల్ 13 న చేవెళ్ల లో జరిగే కేసీఆర్ భారీ బహిరంగ సభను సమిష్టి కృాఎషితో విజయవంత చేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జోగిపేట బాల్ రాజు, తెలంగాణ ముదిరాజ్ సంఘం ఎల్లమ్మబండ సలహాదారుడు చిన్నోళ్ల శ్రీనివాస్ ,అధ్యక్షులు కనకయ్య ,జనరల్ సెక్రటరీ సత్యనారాయణ , రాములు ,నర్సింహ ,జంపయ్య, వెంకటేష్, రమణ, మల్లేష్, రామచందర్, రాముడు, హన్మంత్ ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## నిర్మాణదారుల ఇబ్బందులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి మేజర్ న్యూస్, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణదారుల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటుంది అని - నేరేడ్కో వైస్ ప్రెసిడెంట్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. నేరేడ్కో తెలంగాణ కొత్త కార్యవర్గ సమావేశం బంజారాహిల్స్ లోని నేరేడ్కో కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షుడు మేకల విజయసాయి, జనరల్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి కొప్పుల, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్స్ కాళీ ప్రసాద్, లయన్ డా. వై.కిరణ్, కోశాధికారి ఆర్. వెంకటేశ్వరరావు, డబ్ల్యూ జెడ్ బి ఏ జనరల్ సెక్రటరీ కే.వి.ప్రసాదరావు కొత్త కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ కొత్త కమిటీలో నేరేడ్కో వైస్ ప్రెసిడెంట్ గా వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ఫౌండర్, అడ్వైసర్ సత్యం శ్రీరంగం నియమించినందుకు సంతోషంగా ఉందన్నారు. నిర్మాణదారుల ఇబ్బందులు ప్రభుత్వం దృాఎష్టికి తీసుకెళ్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణదారులకు అండగా ఉంటుందని అన్నారు. ధరణి వల్ల నిర్మాణదారులు ఇబ్బంది పడుతున్నారని, ఆ ధరణి సమస్యలు నాలా సమస్యలు పరిష్కరించే విధంగా, నిర్మాణదారులకు అనుమతులు త్వరితగతిన వచ్చే విధంగా ప్రభుత్వం దృాఎష్టికి తీసుకెళ్తానని అన్నారు.



## అభ్యర్థుల గెలుపుకోసం అహర్నిశలు శ్రమిస్తున్నాం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : టిఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా సమన్వయంతో క్షణం తీరిక లేకుండా ఉరుకులు పరుగులతో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారని, ఆయా డివిజన్లలో పార్టీ పరిస్థితి, అభ్యర్థుల బలాబలాలు, ఓటర్ల అవసరాలు, ప్రజల అభిప్రాయాలు, సామాజిక వర్గాలు, కుల సమీకరణాలు ఇలా ప్రతీ అంశాన్ని పరిగణలోకి తీసుకుంటూ అభ్యర్థుల గెలుపుకోసం పార్టీ శ్రేణులంతా సమిష్టి కృాఎషితో అహర్నిశలు శ్రమిస్తున్నారని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ లు ప్రవీణ్ కుమార్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, కౌన్సిలర్ శంభీపూర్ కృాఎష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరిన ప్రజలు

దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజలు, పార్టీ శ్రేణులు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృాఎషి చేస్తున్నానని తెలిపారు. ప్రజల తన దృాఎష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## మే 29, 30 లలో బాల సాహిత్య సమ్మేళనం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో మే 29,30 తేదీల్లో హైదరాబాదులో బాల సాహిత్య సమ్మేళనం - 2024 జరుగుతుంది. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన పాఠశాల విద్యార్థులు, తెలుగు ఉపాధ్యాయులు, బాల సాహితీవేత్తలు, బాలల కోసం రచనలు చేస్తున్నవారు పాల్గొంటారని పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల స్థాయిలో తెలుగు భాషావికాసం, బడి పిల్లల్లో రచనా భిరుచి పెంపొందించడం, పత్రికల్లో బాలల రచనలకు ప్రచురణావకాశాలు, కథలు చెప్పడంలో మెలకువలు, సంగీతం, నృాఎత్యం,నాటకం, చిత్రలేఖనం,శిల్పం వంటి లలిత కళల పైన ప్రాథమిక అవగాహన మొదలైన సదస్సులు, గోష్టులు జరుగుతాయని తెలిపారు. ప్రతినిధులుగా పాల్గొనదలిచేవారు ఈనెల 30వ తేదీలోగా 960 3727 234 వాట్సాప్ నెంబర్ కు వివరాలు పంపి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. శాంతా వసంతా ట్రస్టు వ్యవస్థాపకులు పద్మభూషణ్ డాక్టర్ కే. ఐ వరప్రసాదరెడ్డి వారి మాతృాఎమూర్తి శాంతమ్మ గారి సంస్మరణార్థం గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమాల నిర్వహణకు ఆర్థిక సౌజన్యం అందిస్తున్నారని శివారెడ్డి, చెన్నయ్య వివరించారు.

## ప్రజల మధ్య ఏకత్వాన్ని పెంచేందుకు పండుగ వేడుకలు దోహదం చేస్తాయి : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : భిన్నత్వ సమాహారంలో ప్రజల మధ్య ఏకత్వాన్ని పెంచేందుకు పండుగ వేడుకలు దోహదం చేస్తాయని, ప్రతీ పండుగ ఉత్సవాల్లో అన్ని వర్గాలు పాలుపంచుకుని సామరస్య వాతావరణాన్ని ద్విగుణీకృాఎతం చేయాలనీ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద కోరారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు మైనారిటీ నాయకులు, ముస్లిం సోదరులు ఎమ్మెల్యే కేపీ.వివేకానందని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ అల్లా దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. మరొక మారు ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సమ్మారెడ్డిని కలిసిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆల్విన్ కాలనీ ఫేస్ 2 వెల్ఫేర్ అసోసియేషన్ అడ్వైజర్ సమ్మారెడ్డి, ప్రెసిడెంట్ కృాఎష్ణారావు, జనరల్ సెక్రటరీ కట్టా శ్రీనివాస్ లను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృాఎష్ణ గౌడ్, అనిల్ రెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.




శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఏఎస్ రాజు నగర్ కాలనీ లో పి ఎం జె జ్యువెలర్ షాప్ లో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్, రవి ,జగదీష్ తదితరులు పాల్గొన్నారు

# నేడు గోషామహల్ పోలీస్ గ్రౌండ్‌లో శ్రీమాతా వైష్ణో దేవి విశాల్ జాగరణ్ కార్యక్రమం

## జాగరణ్ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేపట్టిన మా వైష్ణో దేవి మాతా జాగరణ్ మండల్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః చైత్ర నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతి ఏటా మాతా వైష్ణో దేవి విశాల్ జాగరణ్ మండల్‌వారు నగరంలో భారీ ఏత్తున మాతా జాగరణ్ వేడుకలను నిర్వహిస్తుందని,ఈసారికూడ భారీ ఏత్తున ఈనెల 13వ తేదిన సాయంత్రం గోషామహల్ పోలీస్ గ్రౌండ్‌లో 21వ వార్షికోత్సవ మా వైష్టో దేవి మాతా జాగరణ్‌ను నిర్వహించేందుకు గ్రౌండ్స్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు జాగరణ్ మండల్ హైదరాబాద్ కోర్ కమిటీ సభ్యులు అంజనికుమార్ అగర్వాల్,రాకేష్ నర్సింగ్ పురియా, సంజయ్ అగర్వాల్,ధీరజ్ అగర్వాల్, రాంకిషన అగర్వాల్, మనీష్ అగర్వాల్, పురుషోత్తం అగర్వాల్,ముఖేష్ అగర్వాల్, రాకేష్ జలాన్,ప్రవీణ్ నవీందర్,సూర్యకమల్ గుప్తా,అంజాన్ సరావుగిలు తెలిపారు. గురువారం గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ప్రత్యేకంగా భూమి పూజ,ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ దైవిక రక్షణను,కుటుంబాలకు ఆశీర్వాదంకోసం,పురాతన సాంప్రదాయాల పరిరక్షణలో భాగంగా ప్రేమ,కరుణ,భక్తి,ధర్మంవంటి విలువల ప్రచారంకోసం గత 20 సంవత్సరాలుగా హైదరాబాద్ నగరంలో మాతా వైష్ణోదేవి విశాల్ జాగరణ్ మండల్ పెద్ద ఏత్తున జాగరణ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని వారు చెప్పారు. ఈనెల 13వ తేదిన సాయంత్రం ఏడు గంటలకు జమ్ము కట్రాలోని మా వైష్ణోదేవి మాతా దేవాలయం ప్రధాన పూజారి బ్రహ్మీహీన్ అమీర్‌చంద్‌జీ పూజారి ఆశీస్సులతో ప్రస్తుత ప్రధాన పూజారి లోకేష్‌జీ పూజారి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి,మాతా వైష్ణోదేవి విశాల్ జాగరణ్‌ను ప్రారంభిస్తారని వారు చెప్పారు. మాతా కా జాగరణ్ ఆనేది ప్రధానంగా భక్తితో కూడిన కార్యక్రమంఅని,ఇందులో ప్రముఖ భక్తి గీతాల గాయనీ,గాయకులు రాజస్తాన్‌నుంచి ప్రకాష్ మాలి,ఢిల్లీనుంచి కరిష్మా శర్మ,మీనాక్షి శర్మ,హైదరాబాద్‌నుంచి మురారి దహిమ తదితరులు ఆరాధనలో భాగంగా భజనలు,భక్తి పాటలు ఆలపిస్తారని వారు తెలిపారు. ఈ జాగరణ్ కార్యక్రమంలో సుమారు 20వేల మంది భక్తులు పాల్గొంటారని,భక్తులందరికి ఉచిత ప్రవేశంతోపాటు ఫలహారాలు,రాత్రి భోజనంకూడ అందిస్తామన్నారు. జమ్ములోని మా వైష్ణోదేవి మాతా ఆలయంనుంచి తీసుకువచ్చిన ప్రత్యేక ప్రసాదం,ఖజానా నాణ్యాలను జాగరణ్‌కు విచ్చేసిన భక్తులకు ఉచితంగా అందజేస్తామన్నారు. ఈ జాగరణ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి,రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌రావు, ఏమ్మెల్యేలు టి. రాజాసింగ్,తలసాని శ్రీనివాస్ యాదవ్,పద్మారావు గౌడ్,ఏమ్మెల్యే మైనంపల్లి రోహిత్,బి.జె.పి.హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి కె. మాధవి లతా తదితరులు పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. సమాజంలో పండు వాతావరణానికి మాతా కా జాగరణ్ ఎంతో దోహదం చేస్తుందని, సంతోషకరమైన భజన,భక్తి గీతాలు,రంగు రంగుల ఆలకంరణలు,సాముహిక వేడుకలు భక్తిపారవశ్యంలో ముంచేత్తుతాయని,ఈ పవిత్రమైన అవకాశాన్ని భక్తులందరు సద్వినియోగం చేసుకుని మాతా జాగరణ్ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రుకు కావాలని వారు కోరారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృాఎద్ధి పథకాలను, పార్టీ కార్యక్రమాలను సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను వారి నివాసంలో అలాగే టీపీసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డిని వారి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ, ఆవుల జగదీష్ యాదవ్, నాగరాజ్ యాదవ్, ఎన్ఎంసీ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఇందిరా, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, తలారి సాయి ముదిరాజ్, మధుసూదన్ రెడ్డి, శ్రీ హర్ష ఆమంచి, మురిగేశ్, ఉదయ్, సురేంద్ర కుమార్ యాదవ్, ఆయా డివిజన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర, శివ వీరాంజనేయ స్వామి దేవస్థానం 20వ వార్షికోత్సవ పూజలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132- జీడిమెట్ల డివిజన్ జీడిమెట్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర శివ వీరాంజనేయ స్వామి దేవస్థానం 20వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. ఆ అన్నపూర్ణ విశ్వనాథ స్వామి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, గాజుల రామారం డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, ఆలయ కమిటీ సభ్యులు జయరాం రెడ్డి, కృాఎష్ణారావు, రాఘవేందర్ రావు, బీరప్ప, శ్రావణ్ కుమార్, మహిపాల్ రెడ్డి, ఆంజనేయులు, దేవేందర్, స్థానిక నాయకులు కాలే నాగేష్, కాలే గణేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎన్‌జిఓ జిల్లా అధ్యక్షులు ముజీబ్‌హుస్సేనీకి రంజాన్ పండుగ శుభకాంక్షలు తెలిపిన యూనియన్ నేతలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః రంజాన్ పండుగను పురస్కరించుకుని గురువారం బంజారహిల్స్‌లోని టి.ఎన్.జి.ఓ.యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీని,జిల్లా యూని యన్ నేతలు కె.ఆర్.రాజ్‌కుమార్, కె.శ్రీనివాస్, వైదిక్,బి. శంకర్,హరిబాబు, శివకుమార్, శేఖర్,స్కూల్ ఏడ్యుకేషన యూనిట్ తరపున ప్రియదేవ్ ఠాకూర్, సుదర్శన్,శ్రీనివాస్ బాబు, మహ్మద్, అక్రమ్‌లు ప్రత్యేకంగా బంజారహిల్స్‌లోని ముజీబ్‌హుస్సేనీ నివాసా నికివెళ్ళి పుష్పగుచ్ఛం అందజేసి రంజాన్ పండుగ శుభకాంక్షలు తెలియజేశారు.



# ఎల్‌ఓసి లెటర్ అందజేత



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్. డివిజన్ కు చెందిన మరియా జోసఫ్ కు మెరుగైన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వార మంజూరైన ఎల్‌ఓసీ లెటర్‌ను స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి చేతుల మీదుగా శక్రవారం లబ్ధిదారుల కుటుంబానికి అంజేశారు. ఈ సందర్భంగా సీఎన్.రెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎల్లప్పుడు ప్రజల సంక్షేమానికి చేపట్టాల్సిన చర్యలు అలాగే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన సంస్కరణలపై దృష్టి సారించారు. రాబోవు రోజులలో రాష్ట్ర అభివృద్ధితో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమం చూడబోతున్నామని తెలిపారు. రహ్మత్‌నగర్‌లోని సీఎన్.రెడ్డి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్ధికసాయం అందజేసిన రామకృష్ణ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గణేష్ నగర్ కి చెందిన వెంకట చారి (52) అనారోగ్యంతో బాధపడుతూ మరణించింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కుమారుడు యువనేత దొడ్ల రామకృాఎష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, డివిజి ట్రస్ట్ ద్వారా 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ రెడ్డి, వంశీగౌడ్, అర్వరవి తదితరులు పాల్గొన్నారు.

## ఈస్ట్ జోన్ డి.సి.పి. రావుల గిరిధర్‌ను కలిసిన రిధేష్ జాగిర్దార్



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్‌ః రాబోవు శ్రీరామ నవమి ఊరేగింపు,మహావీర్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఫైట్ ఫర్ రైట్ చీఫ్ కన్వీనర్ రిధేష్ జాగిర్దార్,ప్రవీణ్ పాండ్య,హనుమాన్ వ్యాయామశాల స్కూల్ సెక్రెటరి చిట్టిబాబులు ప్రత్యేకంగా ఈస్ట్ జోన్ డి.సి.పి. రావుల గిరిధర్,సుల్తాన్‌బజార్ డివిజన్ ఏ.సి.పి. ఏ. శంకర్‌లనుకల్సి ఏర్పాట్ల గురించి వివరించారు.

## కన్వీనర్, కో కన్వీనర్లకు శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్, శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా కార్యాలయంలో మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి , కో కన్వీనర్లు గా పద్మయ్య, ప్రసన్న కుమారీ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, కంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రీతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశం అభివృద్ధి మోడీకే సాధ్యం

● దేశం ప్రపంచ 5వ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం మోడీ దూరదృష్టి ● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో కర్మన్ ఘాట్ ఓల్డ్ విలేజ్ నివాసం నందు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సందర్భంగా బూత్ ప్రెసిడెంట్ మరియు బూత్ కోఆర్డినేటర్స్ తో సమావేశం నిర్వహించిన బిజెపి చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 400 ఎంపీలతో నరేంద్ర మోడీ ని మరోసారి భారత ప్రధాని చేసే భాగస్వామ్యంలో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ ని ఆశీర్వదిస్తే నేరుగా కేంద్ర ప్రభుత్వం నుండి నిధులను తీసుకవచ్చి ఈ మల్కాజ్గిరి పార్లమెంట్ ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ అభివృాఎద్ధి చేస్తాననివంగా మధుసూదన్ రెడ్డి హామీనిచ్చారు. దేశ ప్రజలందరూ నరేంద్ర మోడీ వైపే ఉన్నారన్నారు. నరేంద్ర మోడీ హయాంలోనే భారత్ ప్రపంచ ఐదో ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. భారతదేశం అభివృాఎద్ధి చెందాలంటే బిజెపికి ఓటు వేసి బిజెపి అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బూత్ కోఆర్డినేటర్స్ సద్ది సందీప్ రెడ్డి, లింగాల దశరథ గౌడ్, సుంకరి రమేష్ గౌడ్, గూడూరు అవినాష్ రెడ్డి, పాశం శ్రీశైలం, యోగి రాజ్, భానుక రమేష్, కృాఎపాకర్ రెడ్డి, నారాయణరెడ్డి, జయవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్, సిల్వర్ అనిల్, కవి లతా, శైలజ, రాంపురం శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, గ్యారాల రాకేష్, పాముల మల్లేష్, శ్రీధర్ గౌడ్, బసంత్, అంజి, రామాంజి, శివ, మరియు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగలో ఇఫ్తార్ పవిత్ర సారాంశం అంతర్లీనంగా ఉంది



హైదరాబాద్, మేజర్న్యూస్: రంజాన్ పండుగలో ఇఫ్తార్ పవిత్ర సారాంశం అంతర్లీనంగా ఉంది – కేవలం జీవనోపాధిని మించి, దాతృత్వం, కరుణ, సమాజ ఐక్యత కలగలిసిన సహృదయత పొడచూపే పవిత్ర సమయం ఇది. కుటుంబాలే కాదు సమాజాలు కూడా కలిసి భోజనం చేయడమే కాకుండా తమ ఆశీస్సులను,శుభాభినందనలను ఇతరులతో పంచుకుంటూ ఉపవాసం విరమించుకోవడమనేది ఎంతో మహోన్నతమైన సంప్రదాయం. రంజాన్ సందర్భంగా ఈ పండుగగా జరువుకోవడానికి, బెంగళూరు, న్యూ ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, హైదరాబాద్ వంటి ఐదు నగరాల్లో ఎన్‌జీఓలలోని వెనుకబడిన పిల్లలతో బార్బెక్యూ నేషన్ ఇఫ్తార్ విందును జరువుకుంది. హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్, బిల్డింగ్ బ్లాక్స్ఇండియా– బెంగళూరు, రాబిన్ హుడ్ ఆర్మీ–ముంబై, కోల్‌కతా, ఖుషియా–ఢిల్లీ, హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్–హైదరాబాద్, వంటి భాగస్వామ్య ఎన్‌జీఓలకు చెందిన 200 మందికి పైగా పిల్లలకు బార్బెక్యూ నేషన్ వారి రెస్టారెంట్లలో చక్కటి ఇఫ్తార్ విందును అందించారు. ఈ పండుగ కోసం ప్రత్యేకంగా తయారు చేసిన చికెన్ పాకోడా, షీర్ ఖుర్మా, ఇతర వంటకాలను పిల్లలు ఎంతో ఇష్టంగా ఆస్వాదించారు. ఈ అనుభవాన్ని చిరస్మరణీయమైనదిగా, సంతృప్తికరంగా మార్చేందుకు బార్బెక్యూ నేషన్ ప్రాంతీయ బృంద సభ్యులు, వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ప్రత్యేకతను సంతరిచుకొంది. ఈ కార్యక్రమం గురించి బార్బెక్యూ నేషన్ హాస్పిటాలిటీ లిమిటెడ్ సిఈఓ రాహుల్ అగర్వాల్ మాట్లాడుతూ, రంజాన్ మాసం ఐక్యత, కరుణ ఇంకా సౌభ్రాతత్వాన్ని పెంపొందించేల చేసే సమయం. బార్బెక్యూ నేషన్ అనేది వేడుకలకు పర్యాయపదంగా మారింది,



పిల్లలతో కలిసి ఇఫ్తార్ భోజనం చేయడం అనేది సమాజాన్ని ఒక్కటిగా చేయడం ఇంకా ఆనందాన్ని పంచిపెట్టడమే అవుతుంది. నెల రోజుల పాటు జరిగే రంజాన్ పండుగను ఇఫ్తార్ ఫెస్ట్ కార్యక్రమంతో ముగింపు పలకడం మాకు ఎంతో ఆనందకరంగా ఉంది. ఇది ఈ పిల్లల హృదయాలను తాకడమే కాదు, ఆహారం, అభిమానం నవ్వులు, సంగీతంతో కూడిన వినోదాలతో నిండిన అనుభవాన్ని పాలుపంచుకోవడం ద్వారా కొత్త అనుబంధాలను నెలకొల్పేందుకు ఇంకా మధురమైన చిరస్మరణీయ జ్ఞాపకాలను అందిపుచ్చుకోవడానికి కూడా మాకు ఎంతో దోహదపడిందన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని గెలిపించండి

## ఇంటింటి ప్రచారంలో టూరిజం డెవలప్‌మెంట్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,జగదీశ్వర్ గౌడ్





హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డా.రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృాఎద్ధి చేసుకునే అవకాశం ఉందని శేరిలింగంపల్లి అబజర్వర్,టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలో భాగంగా ,హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ ,ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి సతీమణి .సీత రంజిత్ రెడ్డి ,ఎం.బి.సి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్లతో కలిసి వారు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని శాంతి నగర్ డివిజన్ నాయకులు,అధ్యక్షులు, యువకులు, మహిళలతో కలిసి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలపాలని ప్రజలను కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు,తెలంగాణ రాష్ట్రం మన సీఎం .ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృాఎద్దే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని,చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృాఎద్ధి చేసుకునే అవకాశం ఉందని అన్నారు.

# గడ్డమీద సత్యనారాయణకు ఘనంగా జన్మదిన వేడుకలు

## అంబర్‌పేట్ సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో బర్త్ డే విషెస్





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): అంబర్పేట్ సీనియర్ సిటిజెన్స్ గ్రూప్ ఆధ్వర్యంలో గడ్డమీద సత్య నారాయణ పుట్టినరో జును ఆయన స్వగృాహం లో స్నేహితులందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులందరు శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ.. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తన పుట్టినరోజు మిత్రులం దరి సమక్షంలో జరిగినందుకు సత్యనారాయణ ఆనందం వ్యక్తం చేశారు . తన జీవితంలో ఈ పుట్టినరోజు మరవురాని సంఘటనగా తీపి జ్ఞాపకంగా ఉంటుందన్నారు. నా పేరు తోనే నారాయణ టిఫిన్ సెంటర్ బాబు నగర్ లో పెట్టాను, అక్కడినుంచి నా దశ మారింది, అందరూ నన్ను గుర్తించే పరిస్థితి ఏర్పడింది. చాలామంది మిత్రులు టిఫిన్ సెంటర్లోనే ఏర్పడ్డారు. అందరితో కలివిడిగా ఉంటాను. కొన్ని అనారోగ్య కారణాలవల్ల డాక్టర్ సూచన మేరకు నేను ప్రతిరోజు ఉదయం వాకింగ్ చేయడానికి అంబర్పేట్ సిపిఎల్ గ్రౌండ్ కు వెళ్లేవాడిని అక్కడ సీనియర్ సిటిజన్ మిత్రుల పరిచయంతో ఇతి బాధలు మరిచాను, మంచి మిత్రులు ఉంటే అంతకన్నా మించిన ఆరోగ్యం లేదన్నారు. ఈ కార్యక్రమానికి నక్క రమేష్, మల్లేష్ గౌడ్, నామాల కృాఎష్ణ, పద్మ పాండురంగం, వెంకటేశ్వర్లు, గంగాధర్, హంసరం మనోహర్, దేవేందర్, పోలీస్ సత్తయ్య పాల్గొన్నారు.

# ఇది మల్లెల వేళయని

శ్రీశ్యామగాయత్రి సాంస్కృతిక సంస్థ డైరెక్టర్ చల్లా శివపార్వతి, కార్యదర్శి చేపూరి లక్ష్మి ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో 'ఇది మల్లెల వేళయని'శీర్షికన సినీసంగీత విభావరి జరిగింది. జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ అధ్యక్షులు గుదిబండి వెంకటరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త చిల్లారాజశేఖర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చింతలపూడి త్రినాథరావు, నడిమింటి గణపతి అతిథులుగా హాజరయ్యారు. ఎన్నెన్నో జన్మల బంధం, జివ్వుమని కొండగాలి తదితర సినీగీతాలను సింగర్స్ ఆలపించారు. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

సూర్య
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# ఇంటర్ బోర్డ్ గుర్తింపు లేకుండా అడ్మిషన్లు నిర్వహిస్తున్న రీసోనెన్స్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

● గుర్తింపు లేని కళాశాలలకు వత్తాసు పలుకుతున్న ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారులు ● ఇంటర్ అడ్మిషన్లు పొందాలంటే టాలెంట్ టెస్టులా ● ఏఐవైఎఫ్ ధర్నాకు రీసోనెన్స్ కళాశాలను మూసివేసిన ఇంటర్ అధికారులు ● ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర సమితి






హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ఇంటర్ బోర్డ్ గుర్తింపు లేకుండా, బోర్డ్ అధికారిక అడ్మిషన్ నోటిఫికేషన్ వెలువడకముందే అక్రమంగా అడ్మిషన్లు నిర్వహిస్తున్న హిమాయత్ నగర్ లోని రీసోనెన్స్() కళాశాలపై చర్యలు తీసుకోవాలని, గుర్తింపు లేని కళాశాలలకు వత్తాసు పలుకుతున్న ఇంటర్మీడియట్ విద్యాశాకాధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని రీసోనెన్స్ కళాశాల ముందు ధర్నా నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులకు పంచుతున్న కరపత్రాలను, అడ్మిషన్ ఫామ్ లను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్ లు మాట్లాడుతూ. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్య మండలి గుర్తింపు పొందకుండా కార్పొరేట్,ప్రైవేట్ కళాశాలలు విచ్చలవిడిగా నడుస్తున్నాయని వారు ఆరోపించారు. నిబంధనలకు అనుగుణంగా విద్యార్థులు అనుమతులు ఉన్న కళాశాలలోనే చేరాలి. కానీ, కార్పొరేట్ కళాశాలల మాయాజాలం కారణంగా విద్యార్థులు అనుమతులు మంజూరు కాని కళాశాలల్లో అడ్మిషన్లు తీసుకోవడం వలన నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అదే విధంగా కార్పొరేట్ ,ప్రైవేట్ జూనియర్ కళాశాలలు 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించిందని, ఇప్పటికే 10వ తరగతి విద్యార్థుల డేటాను కార్పొరేట్ కళాశాలలు అడ్డదారుల్లో సేకరించి విద్యార్థుల తల్లిదండ్రుల వద్దకు వెళ్ళి పీఆర్ఓ() లు అక్రమంగా అడ్మిషన్ ఫీజుల పేరిట 3 వేల నుండి 10వేల రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. ఇంటర్ బోర్డ్ అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించి నోటిఫికేషన్ ను మే నెలలో జారీ చేస్తుందని కానీ కార్పొరేట్ కళాశాలలు నిబంధనలు ఉల్లంఘించి ఇప్పుడే అడ్మిషన్లు చేపడుతున్నారని వారు ఆరోపించారు. తక్షణమే జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాకాధికారి స్పందించి గుర్తింపు లేకుండా అక్రమంగా అడ్మిషన్లు నిర్వహిస్తున్న హిమాయత్ నగర్ లోని రీసోనెన్స్() కళాశాలపై చర్యలు తీసుకోవాలని, అదే విధంగా హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా గుర్తింపు లేని జూనియర్ కళాశాలల జాబితాను ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాకాధికారులు తమ బాధ్యతలను మరచి కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నారని, అనధికార కళాశాలలను కట్టడి చేయాల్సిన అధికారులు ఆయా కళాశాలల తాయిలాలకు ఆశపడుతున్నారనే అనుమానాలు తమకు కలుగుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్, శ్రీమాన్, ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్. బాల కృాఎష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, మురళి పాల్గొన్నారు.

**ఒడ్డెన్న.. హైదరాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాకాధికారి వివరణ:** హిమాయత్ నగర్ లో ఉన్న రీసోనెన్స్ కళాశాలకు ఇంటర్ బోర్డ్ ఎటువంటి అనుమతులు మంజూరు చేయలేదని, ఇప్పటికే సదరు కళాశాలకు నోటీసు ఇచ్చామని, ఎటువంటి జవాబు ఇవ్వలేదని అన్నారు. మరల నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు, టాలెంట్ టెస్టులు నిర్వహిస్తున్నారని సమాచారం అందిన నేపథ్యంలో, ఈ కళాశాలను మూసివేస్తున్నట్లు ,నేటి నుండి ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించవద్దని, నిర్వహిస్తే కళాశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు.

# ఐపీసీ హైదరాబాద్ ఎంపీ అభ్యర్థిగా శివ పావని

## దేశం మొత్తం సంపూర్ణ మధ్యపాన నిషేధం

## ప్రకటించిన పార్టీ జాతీయ అధ్యక్షులు కెబి శ్రీధర్



హిమాయత్నగర్, మేజర్ న్యూస్ : ఇండియన్ ప్రజా కాంగ్రెస్(ఐపీసీ) పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థిగా ప్రముఖ సంఘ సేవకురాలు శివ పావని పార్టీ జాతీయ అధ్యక్షులు కెబి.శ్రీధర్ ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం హైదర్ గూడ ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమెకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కెబి.శ్రీధర్ మాట్లాడుతూ తామ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే పంచ సూత్రాలను ప్రకటించారు. మాతృావ ప్రేమతో పరిపాలన సాగిస్తామని అన్నారు. ప్రజలందరికీ విద్యా వైద్యం ఉచితంగా అందజేస్తామని అన్నారు. భారత దేశం మొత్తం సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తామని అన్నారు. మత సామరస్యాన్ని పాటిస్తూ గోవును జాతీయ ప్రాణిగా ప్రకటిస్థామని అన్నారు. మానవసేవే, మాధవసేవ, స్థానిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో జీవించడమే ధ్యేయంగా ముందుకు సాగుతాం అని పేర్కొన్నారు. దొంగ ఓట్లను నివారిస్తే తమ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీ అభ్యర్థి శివ పావని మాట్లాడుతూ డబ్బులు ఉన్నచోటే రాజకీయాలు నడుస్తున్నాయని అన్నారు. మద్యంతో వచ్చే ఆదాయంతోనే ప్రభుత్వాలను నడిపిస్తున్నారని ఆరోపించారు. మోడీ, షాలు ఈ దేశాన్ని ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గుడిని, గుడిలో లింగాన్ని మింగేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉందని విమర్శించారు. 6 గ్యారంటీలతో ప్రభుత్వంలోకి వచ్చిన కాంగ్రెస్ 90 లక్షల మహిళలకు ఎలా ఆర్థిక సాయం అందజేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఎంపీ ఎలక్షన్లలో మహిళలని మోసం చేసే కుట్రలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన పథకాలను ఎలాలా అమలు చేస్తారో వివరించాలని డిమాండ్ చేశారు. పీఎం లుటా హే సీఎం జూటా హే అని విమర్శించారు. ఐపీసీ పార్టీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పెద్దపీట వేస్తారని తెలిపారు. ప్రజల్లోకి వెళ్లి ఓటర్లను చైతన్య పరుస్తామని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి వాసుదేవరావు, గ్రేటర్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జాతీయ నాయకులు నర్సింహా గుప్తా, రామ సుబ్బారెడ్డి, జగదీష్ నవీన్, సరిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్, మహాత్మా జ్యోతి రావు పూలే జయంతీ వేడుకలు నిర్వహించిన నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీంరావు అంబేద్కర్, ప్రముఖ సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శుక్రవారం నాంపల్లి క్రిమినల్ కోర్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ నూతన కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బార్ అసోసియేషన్ కు నూతనం గా ఎన్నికైన అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ , బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు రాజీ రెడ్డి ,ఏకాంబరం లు జ్యోతి రావు పూలే నాంపల్లి కమిటీ చైర్మన్ కరికే మల్లేష్ లు మహనీయుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాజ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ , జ్యోతి రావు పూలే లు చూపిన మార్గం ప్రతి ఒక్కరికి అనుసరణీయమని అన్నారు. న్యాయవాదులు కిషన్ , కరికె మల్లేష్ తదితరులు మాట్లాడుతూ ఎన్నో కష్టాల ను ఎదుర్కొవడం ద్వారా నే వారు ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా మారారని , నేటి యువత ఆ మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువులు చదివి సమాజానికి సేవ చేయాలని పిలువునిచ్చారు. ప్రముఖ నేపథ్య గాయకుడు జక్కుల లక్ష్మణ్ అంబేద్కర్ , మహాత్మా పూలే ల పై ప్రత్యేక గేయాన్ని స్వరపరచి స్వయంగా పాడి ఆహుతులను అలరింపజేశారు.కార్యక్రమం లో అసోషియేషన్ సభ్యులు సంయుక్త కార్యదర్శి రమేష్, కోశాధికారి రాజగోపాల్ లడ్డా , ఉపాధ్యక్షుడు గోకుల్, లైబ్రేరీ కార్యదర్శి ఇతర కార్యవర్గ సభ్యులు,అదనవు ఏ.పి.పి యాదగిరి, గంపా వెంకటేశం , హనీఫ్ ఖాన్ , అమర్ గుప్తా ,అరుణ్ , రమణా గౌడ్ లు పాల్గోన్నారు.

# ఎంతో నిష్ఠతో చేసుకునే పండుగ రంజాన్

## ఎమ్మెల్యే తలసాని



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: ఎంతో నిష్ఠతో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేసి పవిత్రంగా, సంతోషంగా జరుపుకునే పండుగ రంజాన్ అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. రంజాన్ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని బన్సీలాల్ పేట, బేగంపేట డివిజన్‌లకు చెందిన పలువురు ముస్లింలు శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని నివాసంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బన్సీలాల్ పేటకు చెందిన అబ్బాస్, రజాక్, జహంగీర్, బేగంపేటకు చెందిన డివిజన్ సెక్రెటరీ ఆరీఫ్, సాబేర్, వాహెద్, నాయకులు శ్రీహరి, కిషోర్, లక్ష్మీపతి, లంక రాజు, నాగభూషణం, కుషాల్ తదితరులు ఉన్నారు.



మహాత్మా జ్యోతిరావు పుల్లే 198వ జయంతి సందర్భంగా శ్రీ మహాత్మా జ్యోతిరావుపల్లె వర్కింగ్ కమ్యూనిటీ చైర్మన్ - 2024.చిన్న శ్రీశైలం యాదవ్ అన్ని సంఘాల నాయకులతో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమం లో ముఖ్య అతిథి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, బిసి కమ్యూనిటీ జాతీయ నాయకుడు శ్రీనివాస్ గౌడ్, జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే.వి.నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్

# నీలాల నింగిలో...



శ్రీసాయి స్వరమాధురి వ్యవస్థాపకురాలు– పి.రమాదేవి ,జీ.సీత ఆధ్వర్యంలో 'నీలాల నింగిలో' శీర్షికన తెలుగు హిందీ పాటల విభావరి త్యాగరాయగానసభలో జరిగింది. పి.రమాదేవి, గరిమెళ్ళ.సీతలతో పాటు డా.సురేంద్రనాథ్, సౌబాగ్యలక్ష్మి, నరసింహారావు,రామ్‌ద్రోణంరాజులు పాటలను ఆలపించారు. నీలాల నింగిలో,ఏ శుభసమయంలో, బుల్లెట్ బండి, విధాత తలపున..తదితర సినీగీతాలను గాయనీ గాయకులు మధురంగా ఆలపించారు.
**–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**



రంజాన్ పర్వదినం పురస్కరించుకుని ఎంఐఎం అధినేతలు అసదుద్దీన్ ఓవైసీ ని, అగ్బరుద్దీన్ ఓవైసీ ని, కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అజహరుద్దీన్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన జుబ్లీహిల్స్ నాయకులు చిన్న శ్రీశైలం యాదవ్ జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే.వి.నవీన్ యాదవ్, చిత్రపురి సొసైటీ ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ యాదవ్ తదితరులు.
**జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్**

# విద్యార్థులకు నియామక పత్రాల అందజేత

● స్కూల్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులకు 5.18 లక్షణ సగటు వార్షిక వేతనం, ● సెలిగో, పెగా సిస్టమ్స్ రూ.15 లక్షల గరిష్ఠ వార్షిక వేతనం, ● ఫెడరల్ బ్యాంక్ రూ.14,13 లక్షల వార్షిక వేతనం,



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని కెరీర్ గైడెన్స్ సెంటర్ శుక్రవారం విజేతల దినోత్సవాన్ని (అచీవర్స్ డేని )ఘనంగా నిర్వహించింది. ప్రాంగణ నియామకాలలో ఎంపికైన ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్, ఫార్మశీ, సినీ, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్స్ విద్యార్థులకు నియామక పాత్రలతో పాటు విదేశాలలో ఉన్నత విద్య అభ్యసించడానికి సీట్లు పొందిన అభ్యర్థులకు ప్రవేశ పత్రాలను అందజేసింది. 2023-24 విద్యా సంవత్సరంలో దాదావు 180 దేశీయ బహుళజాతి కంపెనీలు హైదరాబాద్ గీతమ్ లో ప్రాంగణ నియామకాలను నిర్వహించగా, ఇప్పటివరకు 150 కంపెనీలు బీటెక్,ఎంటెక్, బిబీఏ,బీకాం,ఎంబీఏ,ఫార్మశీ, బీఎస్సీ, ఎమ్మెస్సీ బిఏ విద్యార్థులను ఎంపిక చేసినట్టు గీతం వర్గాలు ప్రకటించాయి.కొంతమంది విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం కోసం దరఖాస్తు చేసుకొని దేశ, విదేశాలల్లోని ప్రతిష్టాత్మక విద్యా సంస్థలలో ప్రవేశార్హత సాధించినట్లు తెలిపారు. ఇప్పటివరకు అత్యధిక విద్యార్థుల సేవలతో పాటు పలు బహుళజాతి కంపెనీలు,ఫార్మా పరిశ్రమలలో ఉద్యోగాలు పొందినట్టు చెప్పారు. టెక్నాలజీ విద్యార్థులు రూ.13లక్షల గరిష్ఠ వార్షిక నేతనం, మేనేజ్ నుండి విద్యార్థులు రూ.14.15 ల స విద్యార్థులు రూ.7.క లక్షల చొప్పున గిర వేతనాల కు ఎంపికైనట్లు తెలిపారు. మొత్తంమీద గీతం మేనేజ్మెంట్ విద్యర్థులు రూ.7 లక్షలు టెక్నాలజీ విద్యార్థులు రూ 5. 18 లక్షల సగటు వార్షిక వేతనాన్ని పొందనట్టు తెలిపారు. బీఎస్సీ చివరి ఏడాది విద్యార్థిని రీతి దత్తా చౌదరి ఐఐటీ జాయింట్ అడ్మిషన్ టెస్ట్ (జీవీఏఎం -2024)లో 533వ ర్యాంకు సాధించి, జాతీయ స్థాయిలో గీతం విద్యార్థుల విద్యా ప్రతిభ,సామర్థ్యాలను చాటి చెప్పింది.అనేకమంది విద్యార్థులు ప్రఖ్యాత కంపనీ లలో ఇంటర్న్ షిప్ లు నియామకాలు పొందడమే



గాక, తద్వారా మంచి ప్యాకేజీల పోస్ట్-ఇంటర్న్ షిప్ నియామకాలు పొందినట్టు తెలిపారు. ఓ విద్యార్థి మైక్రో సాఫ్ట్ లో ఇంటర్న్ షిప్ కు ఎంపికై మొదట్లో రూ.1.25 లక్షల సిటిసిని పొందగా, ఇంటర్న్ షిప్ విజయవంతంగా పూర్తయ్యాక రూ 50 లక్షల సీటీసీ పొందునున్నట్లు తెలిపారు. మరో ఇద్దరు విద్యార్థులు రూ 50 వేలతో ఇంటర్న్ షిప్ పొంది అది పూర్తయ్యాక వారి వార్షిక వేతనం రూ.15 లక్షలకు పెరుగుతుందన్నారు. ఈ అచ్చీవర్స్ డేకి అతిథులుగా యాక్సెంచర్ టాలెంట్ అక్విజిషన్ ఉపాధ్యక్షుడు అమిత్ సిన్హా ఎంపీహెచ్ఏఎస్ఐస్ ఇండియా క్యాంపస్ లీడ్ జాషూవా డేవిడ్, అరబిందో ఫార్మా అసోసియేట్ వెస్ట్ వైస్ ప్రెసిడెంట్ అన్నుమన్ శరణ్



ఆర్ ఏకే సేరామిక్స్ కార్పొరేట్ హెచ్ఆర్ హెడ్ టి.నీరజ్ కుమార్ ఎల్ అండ్ టీ చెంజ్. సర్వీసెస్ గ్లోబల్ డెలివరీ హెచ్. శ్రీనివాసరావు పట్నాల పాల్గొన్నారు .జీవితాంతం విద్యార్థిగా నేర్చుకోవాలని,నిరంతరం నేర్చుకుంటూ ఉండాలని, ప్రతిరోజూ, ప్రతి వారం ప్రతి నెలా నేర్చుకుంటూ ఉండాలని అచ్చీవర్స్ కు వారు సూచించారు. తొలుత,విద్యార్థుల భవిష్యత్తును తీర్చిద్దిడంలో అద్వితీయమైన కృషి చేస్తున్న అధ్యాపకులను గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరక్టర్, కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ సి.ఆర్.శాస్త్రి అభినందించారు. స్పష్టమైన లక్ష్యం లేదా లక్ష్యాలు ఉన్న వ్యక్తులు తమ గమ్యాన్ని గుర్తురేగి ,విజయం సాధిస్తారని ఉద్ఘాటించారు.తొలుత ,గీతం - విభాగం డైరెక్టర్ డాక్టర్ స్వాగతో పన్యాసం చేయగా, స్కూల్ టెక్నాలజీ డైరక్టర్ వెస్ట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీ.త్రినాదరావు నందన సమర్పణ చేశాడు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.సీరా రామయ్య పలువురు ప్రిన్స్ పాళ్లు ,డైరెక్టర్ లు - ప్రొఫెసర్ శివకుమార్, మోతహర్ రెజా కుమార్ డాక్టర్ బంధన్ కుమార్ మిశ్రా , వివిధ విభాగధిపతులు, ఆధ్యాపకులు, వివిధ కంపెనీలకు ఎంపికైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్‌లో పోలీసు అధికారులతో మాట్లాడిన నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జంట నగరంలో రంజాన్ పండుగ ఎంతో ప్రశాంతంగా ముగిసినందుకు నగర పోలీసు అధికార,సిబ్బందిని నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా శుక్రవారం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంనుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పోలీసులు నిర్వహించిన సేవలపట్ల అభినందించారు. ఏవిధంగా రంజాన్ పండుగను ప్రశాంతమైన వాతావరణంలో ముగిసేవిధంగా ఏలా కృషి చేశారో,అదేవిధంగా రాబోవు శ్రీరామ నవమి పండుగ శోభయాత్రకూడ ప్రశాంతమైన వాతావరణంలో ముగిసేవిధంగా పోలీసు అధికారులు,సిబ్బంది తమకు అప్పగించిన విధులను ఎంతో జాగ్రత్తగా నిర్వహించాలని నగర పోలీస్ కమీషనర్ సూచించారు. శుక్రవారం సీతారాంబాగ్‌లోని ద్రౌపది గార్డెన్‌నుంచి హనుమాన్ వ్యాయామశాల స్కూల్‌వరకు నిర్వహించే రూట్ పర్యవేక్షణకుకూడ పూర్తిగా తగిన ఏర్పాట్లు,పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయవల్సిందిగా ఆదేశించారు. శోభయాత్ర బయలుదేరే అన్ని ప్రధాన రోడ్లమీద సి.సి. కెమెరాలు పూర్తిగా పనిచేసేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని,పనిచేయని కెమెరాలను వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలన్నారు. కమ్యూనల్ నేరగాళ్ళు,రౌడీషీటర్లు, పిక్ ప్యాకెటర్లపట్ల అప్రమత్తంగా ఉండాలని,ఈ రూట్‌లో గస్తీగా పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని నగర పోలీస్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి సూచించారు.

## సినీ మహిళా వర్కర్స్‌కు అండగా లలిత



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తెలుగు సినీ రంగం లో 24 క్రాఫ్ట్స్ లో లలిత పేరు తెలియనివారు లేరు. గత 30 ఏళ్లగా మహిళా యూనియన్ అభివృఎద్ధి కోసం, సభ్యుల శ్రేయస్సు కోసం అలుపెరగని పోరాటం చేస్తూ యూనియన్ కోసం సొంత భవనం ఏర్పాటు చేసుకొని, కరోనా వంటి విపత్కర సమయం లో సభ్యులకు చేయూత నందించడం లో లలిత కి సాటిలేరెవ్వరూ. తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ లో 24 క్రాఫ్ట్స్ లో ఒకటైన సినీ మహిళా వర్కర్స్ యూనియన్ కి అధ్యక్షులుగా ఉన్న లలిత యూనియన్ అభివృఎద్ధికి ఎనలేని కృఎషి చేశారు. 1983 జనవరి 15న సినీ మహిళా వర్కర్స్ యూనియన్ ని స్థాపించారు. 1990 కి ముందు నుంచి లలిత యూనియన్ లో సభ్యత్వం తీసుకొని మొట్టమొదటగా 1993 నుంచి 1999 మధ్య కాలం లో యూనియన్ ప్రధాన కార్యదర్శిగా, 2007 నుంచి 2009 మధ్య కాలం లో క్యాషియర్ (కోశాధికారి) గా సేవలందించారు. అనంతరం 2009 లో సభ్యుల కోరికమేరకు మొదటసారి యూనియన్ అధ్యక్షులు గా బాధ్యతలు స్వీకరించి నేటి వరకు యూనియన్ సభ్యుల కోరిక మేరకు గత 15 ఏళ్లగా అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. కోవిడ్ లో సేవలు చిరస్మరనీయం కోవిడ్ సమయం లో షూటింగ్ లు లేక మహిళా వర్కర్స్ అయిన రోజు వారి కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కున్నారు. తినడానికి కూడా లేని పరిస్థితుల్లో ఎక్కడికి వెళ్లాలో, ఏమి చెయ్యాలో తెలియని పరిస్థితిలో బయటకు రాదానికి భయపడే పరిస్థితుల్లో యూనియన్ అధ్యక్షురాలు లలిత ధైర్యం చేసి బయటికి వచ్చి సినీ ఇండస్ట్రీ లో పెద్దలందర్నీ చిరంజీవి, జగపతిబాబు, రాజమౌళి ఇలా అనేక మంది సినీ పెద్దలని కలిసి సభ్యుల పరిస్థితి వివరించి సభ్యులందరికీ నిత్యావసర సరుకులు అందించడం లో లలిత పాత్ర అద్వితీయం గా పేర్కొనవచ్చు. ఇలా అనేక సందర్భాల్లో లలిత యూనియన్ కోసుమ్ చేస్తున్న సేవలు అభినందనీయం. అంకితభావం తో పని చేసే లలిత లలిత సేవలకు గుర్తింపుగా చిత్రపురి హౌసింగ్ సొసైటీ లో పోటీ చేసే అవకాశం ఇవడం లో చిత్రపురి సొసైటీ అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని నేతృఎత్వం లో డైరెక్టర్ గా గెలిచి తర్వాత సొసైటీ కోశాధికారి గా సేవలు అందిస్తున్నారు. ఈ అవకడం ఎవత్ సినీ ఇండస్ట్రీ లోన్ మహిళా వర్కర్స్ కి ఇచ్చిన గౌరవం గా పేర్కోవచ్చు. దీంతో తెలుగు సినీ రంగం లో 24 క్రాఫ్ట్స్ లోయూనియన్ కి ప్రత్యేక స్థానం సంపాదించారు. ఇది అందరితో మంచిగా ఉంటున్న లలితకే సాధ్యం అంటున్నారు పలువురు సభ్యులు.

## శ్రీరామ శోభాయాత్ర రూట్‌ను పర్యవేక్షించిన నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి

### ఏన్నికల కోడ్ అమలులో ఉన్నందున శోభాయాత్రలో ఇష్టానుసారంగా నినాదాలు చేయరాదు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాబోవు శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని ప్రతి ఏటా సీతారాంబాగ్‌లోని ద్రౌపది గార్డెన్‌నుంచి భాగ్యనగర్ శ్రీరామ నవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే శోభయాత్ర రూట్‌ను శుక్రవారం నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నగర పోలీసు ఉన్నతాధికారులు,ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు,నిర్వాహకులతోకల్సి కో-ఆర్డినేషన్ కమిటీ బృందంకల్సి శోభయాత్ర రూట్‌ను పరిశీలించారు. ఈ రూట్ సీతారాంబాగ్‌లోని ద్రౌపది గార్డెన్‌నుంచి బయలుదేరి, అక్కడినుంచి బోయగూడ కమాన్,మంగళ్‌హాట్,పురానాపూల్,జుమ్మెరాత్‌బజార్,చుడిబజార్, బేగంబజార్ ఛత్రీ,సిద్దిఅంబర్‌బజార్,గౌలిగూడ చమన్ కోఠినుంచి హనుమాన్ వ్యాయామశాలవరకు పర్యవేక్షించారు. ప్రారంభంలో ద్రౌపది గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ లోక్‌సభ ఏన్నికల కోడ్ అమలులో ఉన్నందున, శోభయాత్రలో ఏలాంటి ఆవేశకరమైన నినాదాలు చేయరాదని,డి. జె.సిస్టం,బాణా సంచాలు కాల్చరాదని, బహిరంగంగా చేతుల్లో ఆయుదాలు ధరించరాదని,రెచ్చగొట్టె ప్రసంగాల తోపాటు ఇతర పాటలు వేయవద్దని,భారీ బ్యానర్లు ఉపయోగించవద్దని,పార్టీలకు సంబంధించిన గుర్తుల జెండాలను ప్రదర్శించరాదని,ఈ శోభయాత్రలో డ్రోన్ కెమెరాలను ఏమాత్రం అనుమతించడంలేదని ఆయన చెప్పారు.

శ్రీరామ శోభయాత్రను ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగించేవిధంగా నిర్వాహకులు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని,పు కార్లను,వదంతులను ఏమాత్రం నమ్మవద్దని,తప్పుడు సందేశాలు,సోషల్ మీడియాలో వచ్చే వాటిని ఏమాత్రం న మ్మరాదన్నారు. ఈనెల 17వ తేదిన ఉదయం 6.00 గంటలనుంచియే బంజారాహిల్స్‌లోని ఐ.సి.సి.సి.లో ఏర్పాటు చేసిన జాయింట్ కంట్రోల్ రూమ్‌నుంచి శోభయాత్రను పోలీసు ఉన్నతాధికారులందరు పర్యవేక్షిస్తారని నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అదనపు పోలీస్ కమీషనర్ విక్రమ్ సింగ్ మాన్,కార్ హెడ్ క్వార్టర్స్ అదనపు సి.పి. వి. సత్యనారాయణ,బల్దియా జోనల్ కమీషనర్ బి. హేమంత్ సహదేవ్,పలువురు డి.సి.పి.లు, ఏ.సి.పి.లు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్.ఐ.లు ,పోలీసులు,టాస్క్‌ఫోర్స్ డి.సి.పి.,ఇంటెలిజెన్స్, ఎస్.బి. పోలీసు అధికారులతోపాటు బల్దియా,విద్యుత్,ఆర్. అండ్ బి.,వైద్య ఆరోగ్య శాఖ, జలమండలి,అగ్నిమాపక దళం,ఆర్టీఏ అధికారులు,భాగ్యనగర్ శ్రీరామ నవమి ఉత్సవ సమితి ప్రతినిధులు డా. భగవంత్‌రావు,గోవింద్ రాఠి,కరోడిమల్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



